విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

ఆదివారం 31 డిసెంబర్ 2023 8పేజీలు

అంగన్వాడీల సమస్య మ్యానిఫెస్టోలో పెట్టి

పరిష్కరిస్తాం

----- టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు -----

కుప్పం లో అంగన్వాడీలు చేపడుతున్న రిలే నిరాహారదీక్ష శిబిరం కు వెళ్లి వారికి నారా చంద్రబాబు నాయుడు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తమ సమస్యల పరిష్కారం కోసం 20 రోజులుగా అంగన్ వాడీ వర్కర్లు ఆందోళనలు చేస్తున్న ప్రభుత్వంలో ఏమాత్రం చలనం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్వాడీలు చేసే న్యాయబద్ధమైన పోరాటానికి తన సంపూర్ణ మద్దతు ఉంటుందని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.

వివరాలు మెయిన్‌లో

ఆడుదాం ఆంధ్ర అంటూ

నిరుద్యోగులతో కబడ్డీ ఆడుతున్న జగన్

ఆడుదాం ఆంధ్ర కాదు జగన్? అడుగుదాం ఆంధ్ర నిరుద్యోగులకు ఉద్యోగాలు ఎక్కడ?

తిరుపతి ఎస్వీ యూనివర్సిటీలో ప్రకాశం భవనం నందు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా

విశాలాంధ్ర - తిరుపతి: అడుదాం ఆంధ్ర పేరుతో జగన్ రెడ్డి విద్యార్థులను, నిరుద్యోగులను మోసం చేస్తున్నారని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో తిరుపతి ఎస్ వి యూనివర్సిటీ లో ప్రకాశం భవనం ముందు కబడ్డీ ఆడుతూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి చలపతి, వల్లం రాజేంద్రప్రసాద్ లు మాట్లాడుతూ మాట తప్పను, మడమ తిప్పను రాష్ట్రంలో ఉద్యోగులు లేకుండా

2లో

ఉద్యమతీరు మారుతున్న అంగన్వాడి సమ్మె

తిరుపతిలో పెద్దిరెడ్డి ఇంటి ముట్టడికి ప్రయత్నం - అడ్డుకున్న పోలీసులు ప్రతిఘటించిన నాయకులు

విశాలాంధ్ర - తిరుపతి: తిరుపతి బాలాజీ కాలనీలో గల అంబేద్కర్ భవన్ నుండి ర్యాలీ ప్రారంభమైంది ఎం ఆర్ పల్లి వెస్ట్ చర్చి వద్దకు రాగానే పోలీసులు అడ్డుకున్నారు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి ఇంటికి వెళ్లే మార్గం మొత్తం వాటర్ ట్యాంకర్లను అడ్డుపెట్టి ర్యాలీని అడ్డుకోవడం జరిగింది. నిరసనగా రోడ్డుపై బైఠాయించి అంగన్వాడీలు రోడ్డుపైనే సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ -ఐ ఎఫ్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు హరికృష్ణ- సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి

2లో

జిల్లాలో నేరాలు తగ్గుముఖం

ఎన్నికలు సాఫీగా నిర్వహించేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక

చిత్తూరు జిల్లా ఎస్పీ రిశాంత్ రెడ్డి వెల్లడి

విశాలాంధ్ర- చిత్తూరు: జిల్లాలో గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది నేరాల సంఖ్య తగ్గినట్లు జిల్లా ఎస్పీ రిశాంత్ రెడ్డి తెలిపారు. శనివారం సాయంత్రం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఏడాది రోడ్డు ప్రమాదాలు నివారణకు

2

జనవరి నెలలో నిత్యావసర సరుకులను

ఎండియు వాహనాల ద్వారా సరఫరా చేయాలి

జనవరి నెల నిత్యావసర సరుకులను సరిపడా నిల్వ ఉంచుకుని ప్రజలకు పక్కాగా సరఫరా చేయాలి

- పౌర సరఫరాల శాఖ కమిషనర్ అరుణ్ కుమార్

విశాలాంధ్ర - తిరుపతి : రానున్న నూతన సంవత్సరం జనవరి నెలలో నిత్యావసర సరుకులను ఎండియు వాహనాల ద్వారా మాత్రమే ప్రజలకు సరఫరా చేయాలని అందుకొరకు సరిపడా నిత్యావసర సరుకులను నిల్వ ఉంచుకోవాలి అని సంబంధిత అధికారులను రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమిషనర్ అరుణ్ కుమార్ ఆదేశించారు. శనివారం ఉదయం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో కమిషనర్ పౌర సరఫరాల శాఖ వారు తిరుపతి జిల్లా జెసి శుభం బన్సల్ తో కలిసి చిత్తూరు, తిరుపతి,

2లో

తిరుమల నడక మార్గంలో

మళ్లీ చిరుత సంచారం

ట్రాప్ కెమెరాకు చిక్కిన దృశ్యాలు - అప్రమత్తమైన టీటీడీ అటవీశాఖ

విశాలాంధ్ర - తిరుమల : అలిపిరి నుండి తిరుమలకు వచ్చే నడక మార్గం సమీపంలో మళ్లీ చిరుత సంచారాన్ని రెండు రోజుల క్రితం గుర్తించారు. టీటీడీ అటవీ శాఖ ఏర్పాటుచేసిన ట్రాప్ కెమెరాలో చిరుత, ఎలుగుబంటి కదలికలు నమోదయ్యాయి. డిసెంబర్ నెలలో రెండు పర్యాయములు 13, 26 తేదీలలో ఒకే చిరుత సంచరించినట్లు గుర్తించినట్లు టిటిడి అటవీ అధికారులు పేర్కొన్నారు. సంబంధిత చిరుత సంచారం కూడా నడక మార్గానికి చాలా దూరంలో ఉన్న కెమెరాలో నమోదైనట్లు పేర్కొన్నారు. కెమెరాలో నమోదైన చిరుత వలన భక్తులకు ఎటువంటి ప్రమాదం లేదని.. అయితే ముందస్తు చర్యల్లో భాగంగా భక్తులు గుంపులు గుంపులుగా నడక మార్గంలో వెళ్లాలని టిటిడి అటవీశాఖ సూచించింది. ముఖ్యంగా రాత్రి సమయాలలో ఎక్కువ జాగ్రత్తలు పాటించాలని అటవీ శాఖ కోరింది. ఇప్పటికే 7వ మైల నుంచి శ్రీ నరసింహ స్వామి వారి ఆలయం వరకు టీటీడీ అటవీ శాఖ ఆధ్వర్యంలో క్రమం తప్పకుండా పెట్రోలింగ్ నిర్వహిస్తూ భక్తులను అప్రమత్తం చేస్తున్నట్లు పేర్కొంది.

నిరుద్యోగులతో కబడ్డీ ఆడుతున్న జగన్

(మొదటి పేజీ తరువాయి) రూపుమాపుతానని ఒక్క ఛాన్స్ ఇవ్వండి అని అధికారంలోకి వచ్చిన తర్వాత నాలుగు సంవత్సరాలు గడుస్తున్నా మాట తప్పి, మడమ తిప్పి నిరుద్యోగ యువతను మోసం చేస్తూ ఉద్యోగ అవకాశాలు ఇవ్వకుండా మరోసారి విద్యార్థు లను, నిరుద్యోగులను నమ్మించి మోసం చేయడానికి ఆడుదాం ఆంధ్ర పేరుతో మూడు నెలల్లో ఎన్నికలు సమీపిస్తుండడంతో కుట్రతో ముందుకు వచ్చారని తెలిపారు. నాలుగు సంవత్సరాలుగా లేని ఆడదాం ఆంధ్ర ఆటల పోటీలు ఎవరి స్వలాభం కోసం జరుపుతున్నారన్నారు. అడుదాం ఆంధ్ర పేరుతో జిల్లాలో క్రీడలు నిర్వహిస్తున్నారు కానీ క్రీడాకారులను ఎక్కడా సరైన సదుపాయాలు లేవన్నారు. ఇండోర్ స్టేడియాలలో కోచ్ లు గా ఉన్న వారికి జీతాలు ఇవ్వకుండా వాలంటీర్ల ద్వారా క్రీడలు నిర్వహిస్తుండడం సిగ్గుచేటు అన్నారు. కొన్ని కోట్లు ఖర్చు పెట్టి ప్రస్తుతం అడుదాం ఆంధ్ర పేరుతో క్రీడలు నిర్వహిస్తూ వారికి ఇచ్చే బ్యాట్లు కూడా ఒక్క బంతి కొడితేనే విరిగిపోతున్నాయని నాణ్యత లేకుండా కోట్ల పెట్టుబడి పెట్టి కాంట్రాక్ట్ కమిషన్ల కోసం విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్నారని ఇది కేవలం ఎన్నికల దగ్గరకి వస్తున్నాయి కాబట్టి రాష్ట్రంలో ఉద్యోగులు విడుదల చేయక నిరుద్యోగులలో ఉన్న తీవ్ర వ్యతిరేకతను డైవర్ట్ చేయడానికి ఈ క్రీడలు నిర్వహిస్తున్నారని అన్నారు. కానీ నిరుద్యోగులు నిన్ను నమ్మే పరిస్థితులు లేరని జగన్ మోహన్ రెడ్డిని హెచ్చరించారు. రాష్ట్రంలో నిరుద్యోగులు ఉద్యోగాలు లేక పక్క రాష్ట్రాలకు వలసలకు వెళ్తున్నారని, జిల్లాలో పెండింగ్ లోఉన్న హాస్టల్ విద్యార్థులకు కాస్మోటిక్,మిస్ చార్జీలు కోటి 70 లక్షలు విడుదల చేయకుండా, కూలిపోవడానికి సిద్ధంగా ఉన్న హాస్టల్స్ ను నూతన భవనాలు నిర్మించడానికి నిధుల కేటాయించకుండా, పెండింగ్ లో ఉన్న అమ్మ ఒడి విద్యాదీవెన, వసతి దీవెన బకాయిలు చెల్లించాలని సంవత్సరం నుంచి అడుగుతున్న రాష్ట్ర ప్రభుత్వం స్పందించకుండా ఈరోజు ఆడుదాం ఆంధ్ర పేరుతో కోట్ల రూపాయల ప్రజల డబ్బులు దొరినియోగం చేస్తూ ఆడుదాం ఆంధ్ర కాదు విద్యార్థులు నిరుద్యోగుల జీవితాలతో సీఎం జగన్మోహన్ రెడ్డి కబడ్డీ ఆడుతున్నాడని మండిపడ్డారు. అందుకే ఆడుదాం ఆంధ్ర కాదు అడుగుదాం ఆంధ్ర నిరుద్యోగులకు ఉద్యోగాలు ఎక్కడా అని ప్రశ్నించారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ చేయాలి,హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి, కాస్మోటిక్ మెస్ చార్జీలు విడుదల చేయాలి, హాస్టల్ మరమ్మతుల కోసం నిధులు కేటాయించాలని తెలిపారు. లేని పక్షంలో త్వరలో జరిగే అసెంబ్లీ ఎన్నికలలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని విద్యార్థులు, నిరుద్యోగులు బుద్ధి చెబుతారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నవీన్, జిల్లా నాయకులు హరికృష్ణ, వినయ్, శ్రీనివాస్,విష్ణు విద్యార్థిని, విద్యార్థులుపాల్గొన్నారు.

నేరాలు తగ్గుముఖం

(మొదటి పేజీ తరువాయి) తీసుకున్న చర్యలు కారణంగా కొంతవరకు రోడ్డు ప్రమాదాలను నివారించామని చెప్పారు. అయితే గత ఏడాదితో పోలిస్తే వైట్ కలర్ నేరాలు పెరిగాయి అన్నారు. ఈ ఏడాది అత్యంత ప్రతిష్టాత్మకమైన డీజీపీ డెస్క్ కమాండేషన్ అవార్డు దక్కడం గొప్ప విషయమని చెప్పారు. జిల్లాలో కమ్యూనిటీ పోలీసులను పటిష్టపరిచి ప్రజ సహకారంతో శాంతి భద్రతలను స్థిరపరచడం జరిగిందన్నారు. పోలీసు వ్యవస్థలో సాంకేతి కతకు పెద్దపీట వేస్తూ నేర నిరూపణలో 96 శాతం వృద్ధి సాధించడం జరిగిందన్నారు. అలాగే గత ఏడాదితో పోలిస్తే చోరీ సొత్తు రికవరీ శాతం కూడా పెరిగిందన్నారు. ఎన్నికల సమీపిస్తున్న తరుణంలో జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడానికి ముందస్తు కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసినట్లు వెల్లడించారు. టెక్నాలజీని అందుపుచ్చుకుని జిల్లాలో నేరాలను నియంత్రించడం జరిగిందన్నారు. ఎన్నికల సమీపిస్తున్న తరుణంలో ఇప్పటికే అనేక ప్రాంతాల్లో పోలీసులు స్థానిక ప్రజలతో మమేకమై ఎన్నికల ప్రక్రియ సజావుగా జరిగేందుకు తగు ముందస్తు జాగ్రత్త తీసుకోవడం జరిగింది అన్నారు. జిల్లా వ్యాప్తంగా 415 పోలింగ్ కేంద్రాలు అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా గుర్తించామని తెలిపారు. చిత్తూరు జిల్లా రెండు రాష్ట్రాల సరిహద్దులో ఉన్న నేపథ్యంలో గట్టి నిఘా ఉంచడం జరిగింది అన్నారు. నూతన సంవత్సర పురస్కరించుకొని ఆకతాయిలు ఆదివారం రాత్రి నిబంధనలు ఉల్లంఘించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే ఎక్కడైనా సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించేవారు ముందస్తుగా పోలీసుల అనుమతులు తీసుకోవాలని తెలిపారు.

ఉద్యమతీరు మారుతున్న అంగన్వాడి సమ్మె

(మొదటి పేజీ తరువాయి) కందారపు మురళి లు మాట్లాడుతూ అంగన్వాడి సమ్మె మరో రూపం తీసుకుందని 18 రోజులు శాంతియుతంగా సాగిన సమ్మె మొన్న శాసనసభ్యులు ఇంటి ముట్టడి. ఇప్పు డు మంత్రులు ఎంపీలు. ఇంటి ముట్టడికి అంగన్వాడీ టీచర్లు ప్రయ త్నం చేస్తున్నారని వీరికి ప్రజా మద్దతు ఉందని ప్రభుత్వాలు చేసే అబద్ధపు ప్రచారాలను ప్రకటనలను ప్రజలు ఎవరు నమ్మటం లేదని ఇప్పటికైనా జగన్మోహన్ రెడ్డి బుద్ధి తెచ్చుకుని అంగన్వాడీ యూనియన్లతో చర్చ జరిపి సమస్య పరిష్కారానికి సమ్మె విరమణకు ప్రయత్నం చేయాలని లేని పక్షంలో చలో విజయవాడ సీఎం ఇంటి ముట్టడి కార్యక్రమానికి సైతం పూనుకోవాల్సి వస్తుందని వారు హెచ్చరించారు.తరువాత ఏ ఎస్ పి గారికి వినతి పత్రాన్ని సమర్పించి ప్రభుత్వానికి పంపమని కోరడం జరిగి ంది. ఏ ఎస్ పి మాట్లాడుతూ నేను కూడా మహిళని మీ మహిళల సమస్యలు అన్నీ నాకు తెలుసు నేను కూడా మీకు సహాయం చేయడం కోసం ప్రభుత్వానికి ఈ వినసపత్రాన్ని పంపుతాను అని హామీ ఇవ్వడం జరిగిం ది.ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి -నగర ప్రధాన కార్యదర్శి ఎన్ డి రవి. జిల్లా ఆఫీస్ బేరర్స్ శ్రీరాములు ,సిహెచ్ శివకుమార్ ,శివ, కవిరాజ జా, చంద్రబాబు నాయకులు బాబు మహేంద్ర బాల ప్రమీల వెంకటేష్ సురేష్ శ్రీనివాసులు శీను రామ దాము అంగన్వాడి యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజమ్మ వర్కింగ్ ప్రెసిడెంట్ సుజాత నందిని రాజేశ్వరి ఐఎఫ్టియు అంగన్వాడీ యూనియన్ నాయకులు భారతి జ్యోతి గంగా దేవి అరుణ కొత్తపల్లి సుబ్రహ్మణ్యం సురేంద్రనాథ్ సిఐటియు నాయ కులు వేణు బుజ్జి వాణిశ్రీ బాలాజీ గంగులప్ప మరియు ఏఐటియుసి -ఐ ఎఫ్ టి యు- సి ఐ టి యు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

ఎండియు వాహనాల ద్వారా సరఫరా చేయాలి

(మొదటి పేజీ తరువాయి) శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు, కడప, అన్నమయ్య ఐదు జిల్లాల పౌర సరఫరాల శాఖ డిఎస్ఓ లు, డి.ఎం లతో ప్రాంతీయ సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రానున్న నూతన సంవత్సరం జనవరి నెలలో నిత్యావసర సరుకులను ఎండియు వాహనాల ద్వారా మాత్రమే ప్రజలకు సరఫరా చేయాలని అందుకొరకు సరిపడా నిత్యావసర సరుకులను నిల్వ ఉంచుకోవాలి అని సంబంధిత పౌర సరఫరాల శాఖ అధికారులను ఆదేశించారు. అలాగే ఏదైనా ఎండియు వాహనాల ఆపరేటర్ లు ఖాళీలు ఉంటే వాటిని ఈ నెల ఆఖరి లోపు భర్తీ చేసుకుని ఎండియు వాహనాల ద్వారానే ప్రజలకు నిత్యావసర సరుకులు పంపిణీ అయ్యేలా సంబంధిత పౌర సరఫరాల శాఖ అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు. అలాగే వాలంటీర్లు వారి సచివాలయం పరిధిలో కనీసం ఐదు స్థానాలను ఈ నెలాఖరు లోపు గుర్తించాలని, వాటి వద్దనే ఎండియు వాహనాల ఆపరేటర్ లు ప్రజా పంపిణీ నిత్యావసర సరుకులను ప్రజలకు పంపిణీ చేయాల్సి ఉంటుందని, సంబంధిత వాలంటీర్లు ఆ ఫోటోలను సంబంధిత యాప్ లో అప్లోడ్ చేయాల్సి ఉంటుందని సూచించారు. రానున్న రోజుల్లో జియో ట్యాగింగ్ లొకేషన్ లకు వర్తింపచేస్తామని తెలిపారు. జనవరి నెలలో సంక్రాంతి పండుగ నేపథ్యంలో కంది పప్పు, రాగులు, బియ్యం, చక్కెర తదితర నిత్యావసర సరుకులను తగినంత స్టాక్ నిల్వ ఉంచుకుని కార్డు దారులకు పంపిణీ చేయాలని, ప్రతి కార్డుదారునికి ఒక కేజీ రాగులు పంపిణీ చేయాలని ఆదేశించారు. బియ్యం పక్కదారి పట్టించి సొమ్ము చేసుకునే వారిపై కేసులు పెట్టాలని నిబంధనల మేరకు సూచించారు.

టిడిపి తోనే రాష్ట్ర ప్రజల అభివృద్ధి

విశాలాంధ్ర - పుంగనూరు: తెలుగుదేశం పార్టీ తోనే రాష్ట్ర ప్రజల అభివృద్ధి జరుగుతుందని టిడిపి మండల పార్టీ అధ్యక్షులు మాధవరెడ్డి పేర్కొన్నారు ఆయన శనివారం రోజున నియోజకవర్గ ఇన్చార్జ్ చల్లా రామచంద్రారెడ్డి ఆదేశాల మేరకు పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి మంగళం పంచాయతీ గంగా నెల్లూరు గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంతో ప్రజలతో మమేకం కావడం జరిగింది ఇంటింటా 6 గ్యారంటీలకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేయడం జరిగింది ప్రజలు అడుగడుగున టిడిపి నేతలకు స్వాగతం పలుకుతూ టిడిపికి మద్దతు తెలపడం జరిగింది ఈ సందర్భంగా మాధవరెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీతోనే గతంలో రాష్ట్ర అభివృద్ధి జరిగిందని చరిత్ర తెలియజేస్తుందన్నారు తెలుగుదేశం పార్టీతోనే అన్ని వర్గాల వారికి న్యాయం చేయడంతో పాటు అన్ని వర్గాల అభివృద్ధికి నాంది పలకడం జరిగిందని అలాంటి పార్టీని మరలా 2024 ఎన్నికల్లో అధికారంలోకి తెచ్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు మా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రజల శ్రేయస్సు కొరకు ఆరు గ్యారెంటీలను మినీ మేనిఫెస్టోలో పొందు పరచడం జరిగిందని టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరుగారెంట్లో అములు కావడం జరుగుతుందన్నారు యువత భవిష్యత్తు బాగుండాలంటే టిడిపి ఓటు వేయా లని అదేవిధంగా రాజధాని అభివృద్ధి చెందాలన్నా పోలవరం పూర్తి కావాలన్నా అనేక పరిశ్రమలు రాష్ట్రంలోకి రావాలన్నా మరలా నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమ ంత్రి కావాలన్నారు పుంగనూరు నియోజకవర్గంలో అభివృద్ధి చెందాలంటే చల్లా రామ చంద్రారెడ్డి శాసనసభ్యులుగా గెలవాల్సిన అవసరం ఉందన్నారు ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంట్ టిడిపి ఉపాధ్యక్షుడు ఆసూరి బాలాజీ రాయల్ ఐ టి డి పి ప్రధాన కార్యదర్శి బి కుమార్ రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి పోలీస్ గిరి సీనియర్ నాయకుడు సివిరెడ్డి క్లస్టర్ ఇంచార్జ్ కంతంపల్లి గంగాధర పంచాయతీ అధ్యక్షుడు వి మాధవ్ బూత్ కన్వీనర్ రమేష్ టి వెంకటరమణ ఎక్స్ ఎం పి టి సి రమణ రాంపల్లి వెంకటరమణ సుబ్రహ్మణ్యం టిఎన్ఎస్ఎఫ్ హరి రాంబాబు జనసేన పట్టణ అధ్యక్షులు నరేష్ రాయల్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించేంత వరకూ సమ్మె ఆగదు

విశాలాంధ్ర - గూడూరు : కాంట్రాక్ట్ మున్సిపల్ వర్కర్ల సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు నిరవధిక సమ్మె కొనసాగుతుందని సిఐటియు నాయకులు తెలిపారు. తిరుపతి జిల్లా గూడూరు పట్టణంలో కాంటాక్ట్ మున్సిపల్ వర్కర్లు వారి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ర్యాలీ నిర్వహించారు. కాంట్రాక్ట్ మున్సిపల్ వర్కర్లు వారి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ చేస్తున్న నిరవధిక సమ్మె సమ్మెలో భాగంగా కార్మికులు వారి నిరసనను వ్యక్తం చేస్తూ పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో కాంటాక్ట్ మున్సిపల్ వర్కర్లకు ఇచ్చి వారి ఓట్లు పొంది అధికారంలోకి వచ్చారని తెలిపారు. వైసీపీ ప్రభుత్వ కాలపరిమితి దాదాపు అయిపోతా ఉండడంతో కాంటాక్ట్ మున్సిపల్ వర్కర్లు వారి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సమ్మెకు దిగడం జరిగిందని తెలిపారు.

వైసీపీ కార్యకర్తకు దొంతు శారద చేయూత

విశాలాంధ్ర - తిరుపతి : వెంకటగిరి 12వ వార్డులో అనారోగ్యంతో బాధపడుతున్న వైయస్సార్సీపి కార్యకర్త కాటా బత్తిన చిరంజీవి కి 20000 వేలు ఆర్థిక సహాయాన్ని అందించిన జిల్లా గ్రంథాలయ చైర్మన్ దొంతు శారద బాలకృష్ణ.

ఆర్ పి ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలి

ఏఐటీయూసీ అనుబంధంగా సంఘం ఏర్పాటు

సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని పిడి కి ఇవ్వాలని సమావేశ తీర్మానం

విశాలాంధ్ర - తిరుపతి: తిరుపతి కార్పొరేషన్ పరిధిలో గల డ్వాక్రా రిసోర్స్ పర్సన్స్ (ఆర్ పి)- ల సమావేశం 3 గంటలకు అభ్యుదయ సమాఖ్య కార్యాలయం రామచంద్ర పుష్కర్ణి వద్ద జరిగింది. ఈ సమావేశానికి 110 మంది ఆర్పీలు పాల్గొన్నారు ఈ సమావేశంలో ఆర్పీలు ఎదుర్కొంటున్న సమస్యలు వారి ఇబ్బందులు అందరూ చర్చించడం జరిగింది చర్చించిన మీదట సమస్యల ను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని తీర్మానించడం జరిగింది. ఈ సందర్భంగా వచ్చిన చర్చలలో ఆర్పీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి సుప్రీంకోర్టు చెప్పిన విధంగా ఒక కుటుంబం బ్రతకాలి అంటే 26 వేల రూపాయల వేతనం ఇవ్వాలని ఆ వేతనం కూడా ఆర్పీల అకౌంట్లో నేరుగా పడే విధంగా చూడాలని, ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం రిటైర్మెంట్ బెనిఫిట్స్ గ్రాట్యుటీ. రెండు జతల యూనిఫామ్ లు పీడీ గారి సంతకంతో గుర్తింపు కార్డులు ఇవ్వాలని అలాగే పిడి గారి సహకారంతో స్థానికంగా ఉన్న చిన్నపాటి ఇబ్బందులు కూడా అధిగమించటానికి ప్రయత్నం చేయాలని ఆర్పీల పనిభారం తగ్గించాలని ఆర్పిలు చేయాల్సిన పనులు కాక ఇతర పనులు కూడా మా దగ్గర చేయిస్తున్నారని వాటిని తగ్గించడానికి పీడీ గారి సహకారంతో కృషి చేయాలని అందులో భాగంగా జగనన్న మార్ట్ ఉత్పత్తుల కొనుగోలు నుంచి మినహాయింపు ఇవ్వాలని పెండింగ్ లో ఉన్న లాగిన్ ల సమస్యను పరిష్కరించుకోవాలని అందుకు పిడి గారి సహకారం కోరాలని సమావేశం తీర్మానించింది. అలాగే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆంధ్రప్రదేశ్ మెప్మా రిసోర్స్ పర్సన్స్ (ఆర్ పి)సంఘం ఏఐటీయూసీ కి అనుబంధంగా సంఘం ఏర్పాటు చేసుకోవాలని సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించడం జరిగింది. ఈ సమావేశానికి సమన్వయకర్తలుగా చంద్రకళ, మాతమ్మ ,భారతి, సాయి దేవిక, రెడ్డమ్మ, గీతామని, వ్యవహరించడం జరిగింది.

శ్రామిక వర్గం గొంతుక విశాలాంధ్ర

- మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీనాయుడు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: విశాలాంధ్ర జాతీయ దినపత్రిక శ్రామికవర్గ గొంతుక అని శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు ఎస్సీవీనాయుడు అన్నారు. శ్రీకాళహస్తిలోని తన స్వగృహంలో ఆయన విశాలాంధ్ర 2024వ సంవత్సర కాలమాన పట్టికను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్సీవీనాయుడు మాట్లాడుతూ... నిజాన్ని నిర్భయంగా రాయడంలో విశాలాంధ్ర ముందు వరుసలో ఉంటుదన్నారు. ఏ ఆశయం కోసం అయితే పత్రిక స్థాపించారో... అందుకోసం విశా లాంధ్ర పాత్రికేయులు రాజీ లేకుండా వార్తలు రాస్తుండటం... పేదల గొంతుకై ఉండటం అభినం దనీయమన్నారు. భవిష్యత్తులో కూడా ఈ విధానం ఇలాగే కొనసాగించాలని ఎస్సీవీనాయుడు ఆకాంక్షించారు. పాత్రికేయులు ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యత కలిగి ఉండాలని ఆయన కోరుకున్నారు. శ్రీకాళహస్తి ప్రాంతంలో విశాలాంధ్ర జాతీయ దినపత్రిక అందిస్తున్న సేవలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో తంగేళ్లపాళెం సింగిల్ విండో మాజీ అధ్యక్షులు గుద్దూరు మోహన్ కిషోర్ నాయుడు, విశాలాంధ్ర పాత్రికేయులు యల్లంపాటి కోటేశ్వరబాబు, వలిపి శ్రీరాములు, హరీష్ రెడ్డి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

పత్రికలు ప్రజా శ్రేయస్సు కోసం పనిచేయాలి

-టీడీపీ నేత డాక్టర్ పోతుగుంట రాజేష్ నాయుడు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: పత్రికలు ప్రజా శ్రేయస్సు కోసం పని చేయాలని తెలుగుదేశం పార్టీ నేత, ముక్కంటి ఆలయ ధర్మకర్తల మండలి మాజీ అధ్యక్షులు పోతుగుంట గురవయ్యానాయుడు తనయులు డాక్టర్ పోతగుంట రాజేష్ నాయుడు అన్నారు. శ్రీకాళహస్తి పట్టణం గోపాలవనంలో గల తన స్వగృహంలో శనివారం విశాలాంధ్ర 2024వ సంవత్సర నూతన కాలమాన పట్టిక ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాజేష్ నాయుడు మాట్లాడుతూ... విశాలాంధ్ర జాతీయ దినపత్రిక పేద ప్రజల కోసం ఎంతో ఉన్నతాశయంతో స్థాపించబడిందన్నారు. ఎన్నో ఆటంకాలు ఎదురైనా ఏడు దశాబ్దాలుగా పేదల గొంతుకై విశాలాంధ్ర జాతీయ దినపత్రిక పని చేస్తుండటం అభినందనీయమన్నారు. ఆదర్శ భావాలు గల ఎంతో మంది పాత్రికేయులు ఇందులో పని చేస్తున్నారన్నారు. వీరంతా శ్రామిక వర్గం పని చేస్తున్నారన్నారు. మనుషుల మధ్య ఆర్థిక సంబంధాలు మాత్రమే ఉన్న నేటి సమాజంలో ప్రజల కోసం మాత్రమే పని చేసే పత్రికలు ఉండటం అభినందనీయ మన్నారు. పేదల పక్షాన నిలబడిన విశాలాంధ్ర పత్రికకు తమ అండగా పూర్తిగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో విశాలాంధ్ర పాత్రికేయులు యల్లంపాటి కోటేశ్వరబాబు, వలిపి శ్రీరాములు, హరీష్ రెడ్డి, వెంకటేష్, టీడీపీ నేత రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

మలుపులు ప్రమాదానికి పిలుపులు

విశాలాంధ్ర - వరదయ్యపాలెం : వరదయ్యపాలెం మండలంలో పలు గ్రామాల వద్ద రోడ్డు మలుపులు ప్రమాదకరంగా మారాయి . ముఖ్యంగా వరదయ్యపాలెం మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం రోడ్డు మలుపులో భారీ వాహనాలకు ఇరుకుగా మారి దుకాణాల మీదకి వెళ్లడంతో దుకాణాలకు వాహనాలు తగిలి దుకాణాలు ప్రమాదానికి గురి అవుతున్నాయి ద్విచక్ర వాహనాల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. ఈ ఘటనల్లో పలువురు వాహన చోదకులు ఈ మలుపు దాటాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని దాటవలసి వస్తుందని చెప్పున్నారు మరికొందరు క్షతగాత్రు లవుతున్నారు. ఇదే రోడ్డులో కదూరు వద్ద కాలువపై ఉన్న వంతెన వద్ద కూడా దగ్గరి మలుపుతో ఎదురెదురుగా వస్తున్న వాహనాలు దగ్గరకు వచ్చే వరకూ కనిపించకపోవడంతో ప్రమాదాలు సంభవిస్తున్నా యి. అలాగే కదూరు క్రాస్ సమీపంలోని చివరలో ఉన్న మలుపు వద్ద కూడా ప్రమాదాలు జరుగుతున్నాయి. తడ , బత్తులవల్లం, వరదయ్యపాలెం మీదగా శ్రీకాళహస్తి వరకు రహదారుల్లో కూడా ప్రమాదకర మలుపులు ఉన్నాయి. ఇక్కడ వాహనచోదకులు ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా ప్రమాదం బారిన పడే అవకాశం ఉంది. పలు మలుపుల వద్ద పోలీసులు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. అయితే, చాలాచోట్ల ఎక్కువగా మలుపు రోడ్డు ఉండడం వలన వాహనాచో దకులు ప్రమాదాలకు గురవుతున్నారు . ఇప్పటికైనా తడ నుంచి శ్రీకాళహస్తి రోడ్డును గురించి అధికారులు ఆలోచించాలని వాహనచోదకులు అధికారులను కోరుతున్నారు.

మధ్యాహ్నం భోజన కార్మికులకు వేతనాలు పెంచాలి

విశాలాంధ్ర -తిరుపతి: మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు మూడు నెలల జీతాలు ఇప్పించి పెండింగ్లో ఉన్న మూడు నెలల జీతాలు ఇప్పించి మెస్ బిల్లులను చెల్లించాలి మధ్యాహ్నం భోజన కార్మికులకు వేతనాలు పెంచాలి.ఏఐటిసి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య అంగన్వాడి వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రేమ డిమాండ్.ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా మధ్యాహ్నం భోజన కార్మికుల సుమారు 70 వేల పైచిలుకు ఉన్నారు వీళ్లకు సక్రమా జీతాలు చెల్లించకుండా ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచకుండా ఈ ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉన్నది ఎప్పటికీ మూడు నెలలు పెండింగ్ జీతాలు ఉన్నాయని పెండింగ్లో ఉన్నాయి వెంటనే చెల్లించాలని కోరుతూ నాగరి ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం దగ్గర ధర్నా నిర్వహించడం జరిగింది. అనంతరం నాయకులు మాట్లాడుతూ మధ్యాహ్నం పోయిన కార్మికులకు జీతాలు పెంచి ప్రతి పిల్లవాడికి 20 రూపాయలు లెక్కన మెసేజ్ చెల్లించాలని, గ్యాస్ సిలిండర్లు సబ్సిడీ కింద అన్ని ప్రభుత్వ పాఠశాలలకు ఇవ్వాలని గ్యాస్ స్టవ్లు ఇవ్వాలని కోరారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు ఉషారాణి నవోమి మధ్యాహ్నం భోజనం మండల నాయకులు జమున అరుణాచలం విజేత అలివేలు కుప్పమ్మ పుష్ప కార్మికులు పాల్గొన్నారు.

విద్యుత్ వినియోగదారులకు

మెరుగైన సేవలందించండి

---- ఏపీఎస్పీడీసీఎల్ సిఎండి కె. సంతోష రావు ----

విశాలాంధ్ర - తిరుపతి: ఏపీ ఎస్పీడీసీఎల్ లో విద్యుత్ ఓ సి ఉద్యోగుల సంక్షేమ సంఘ నూతన సంవత్సరం -2024 డైరీ పంపిణీ కార్యక్రమాన్ని ఆ సంస్థ చైర్మన్ %ఛ% మేనేజింగ్ డైరెక్టర్ కె. సంతోష రావు చేతుల మీదుగా ప్రారంభించారు. ఏపీ ఎస్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో శనివారం సాయంత్రం జరిగిన ఈ కార్యక్రమంలో సిఎండి సంతోష రావు మాట్లాడుతూ విద్యుత్ ఉద్యో గులు వినియోగదారులకు మెరుగైన సేవలు అందిస్తూ వినియో గదా రుల మన్ననలను పొందాలని సూచించారు. వినియోగ దారులకు మెరుగైన సేవలు అందించినప్పుడే సంస్థ అభివృద్ధి పథంలో పయనిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాసుల రెడ్డి, డిస్కం అధ్యక్షులు వల్లేరు సతీష్, కార్యదర్శి రంగారావు, కోశాధికారి వసంత నాయుడు, వర్కింగ్ ప్రెసిడెంట్ వాసుదేవ రెడ్డి తిరుపతి సర్కిల్ కార్యదర్శి చంద్రమౌళి, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

టిడిపి జెండాలు తోరణాల కాల్చివేసిన వైకాపా కార్యకర్తలు

పోలీసులు కు ఫిర్యాదు చేసిన టిడిపి నాయకులు

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి పట్టణంలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధా రెడ్డి మీఇంటికి మీ పులివర్తి నాని కార్యక్రమం నిర్వహించడంలో భాగంగా పంచాయతీ అధికారుల అనుమతితో టిడిపి నాయకులు జమండ్ల వీధి, బజారు వీధి, ఆకుతోట వీధి,మాతావీధి లో ఏర్పాటుచేసిన పార్టీ జెండాలను తోరణాలను వైసిపి దుండగులు తగలబెట్టినట్లు టిడిపి నాయకులు శనివారం పోలీసులుకు రాత మూలకంగా ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ తమ నాయకురాలు పులివర్తి సుధారెడ్డి ఇంటింటి ప్రచారం చేస్తున్న సందర్భంలో తాము పంచాయతీ అధికారుల అనుమ తిని తీసుకుని పార్టీ జెండాలను, తోరణాలను అలంకరించామన్నారు. శుక్రవారం రాత్రి వైసిపి కి చెందిన ఇద్దరు ప్రధాన కార్యకర్తలు,మరి కొంత మందితో కలిసి మద్యం సేవించి తమ పార్టీ జెండాలను తోరణాలను పెరికి తాశీల్దార్ కార్యాలయ ఆవరణలో తగలబెడుతు ఒడగా స్థానికులు ప్రశ్నించారని చెప్పారు. సదరు దుండగులును స్థానికులు అడిగినందుకు గంజాయి మత్తులో దౌర్జన్యం చేశారని వాపోయారు. ప్రజాస్వామ్యంలో ఎవరైనా ప్రచారం చేసుకోవచ్చని వారికి నచ్చిన విధంగా జండాలు తోరణాలు అధికారుల ముందస్తు అనుమ తితో కట్టుకోవచ్చన్న నిబంధనలను తాము పాటించామని, అయితే అధికార పార్టీకి చెందిన వైసిపి దుండగులు ఎంఎల్ఏ చెవిరెడ్డి ప్రోత్సా హంతో తమ పార్టీ జెండాలను తోరణాలను పెరికి తగలబెట్టారని, వారి పైన కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రశాంత వాతా వరణంలో తాము కొనసాగిస్తున్న కార్యక్రమాన్ని అడ్డుకోవటానికి విచక్షణారహితంగా ప్రవర్తిస్తున్న వైసిపి చర్యలను తాము ఉపేక్షించబోమని హెచ్చరించారు. ఇలాంటి చర్యలు కారణంగా శాంతి భద్రతలు లోపించే ప్రమాదం ఉన్నదని సిఐ దృష్టికి తీసుకుని వచ్చారు. రాత్రిలో గస్తీ తిరుగుతున్న పోలీసులు ఈ విషయాన్ని చూసి వారించేందుకు ప్రయత్నించినా వారు పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. పోలీసులకు ఫిర్యాదు చేసిన వారిలో మండల పార్టీ నాయకులు, యువత ,వివిధ విభాగాల శ్రేణులు పాల్గొన్నారు.

ఎస్వీయూ విసి ఆచార్య వంగిమల శ్రీకాంత్ రెడ్డికి అభినందనల వెల్లువ

విశాలాంధ్ర -తిరుపతి : శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం నూతన ఉపకులపతిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన మనోవిజ్ఞానశాస్త్ర ఆచా ర్యులు ఆచార్య వంగిమల శ్రీకాంత్ రెడ్డి కి శుక్రవారం పలువురు విద్యార్థి సంఘాల నేతలు, ఉద్యోగ సంఘాలు ఉద్యోగ సంఘాల నేతలు, విద్యార్థులు, పరిశోధకులు, రాష్ట్రస్థాయి అధికారులు అభినం దనలు తెలిపారు. ఇందులో భాగంగా శ్రీ పద్మావతి మహిళా విశ్వవి ద్యాలయం వీసి ఆచార్య డి. భారతి, రిజిస్ట్రార్ ఆచార్య ఎన్. రజిని, శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం మాజీ ఉపకులపతి, రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్ పర్సన్ ఆచార్య శెట్టిపల్లి రత్నకుమారి, ఆచార్య నాగిరెడ్డి, పలు డిగ్రీ కళాశాల యాజమాన్యాలు, డైరెక్టర్లు, ప్రిన్సిపాల్ లు పుష్పగుచ్ఛాలు, దుశ్శాలువలతో విసిని ఘనంగా సత్కరించారు.

అధ్యాపకుల పదోన్నతులు వెంటనే చేపట్టాలి

విశాలాంధ్ర - తిరుపతి: శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం నూతన ఉప కులపతి గా నియమితులైన ప్రొఫెసర్ వి . శ్రీకాంత్ రెడ్డి గారిని అఖిల భారతీయ రాష్ట్రీయ సైక్షిక్ మహా సంగ్ (ఏబి ఆర్ ఎస్ ఎం) రాష్ట్ర శాఖ తరవున ఈరోజు నూతన వైస్ ఛాన్సలర్ కార్యాలయంలో కలిసి సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో గత రెండు సంవత్సరములుగా కెరియర్ అడ్వాన్స్డ్ స్కీం ప్రమోషన్స్ చేపట్టలేదని దాదాపు 100 మంది అధ్యాపకులు పదోన్నతుల కోసం వేచి చూస్తున్నారని కావున వెంటనే అర్హులైన అధ్యాపకులందరికీ సిఏఎస్ ద్వారా పదోన్నతులు కల్పించాలని ఏబి ఆర్ఎస్ఎం తరవున విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ శ్రీకాంత్ రెడ్డి గారు మాట్లాడుతూ వీలైనంత తొందరలో పదోన్నతులు చేపడతామని అధ్యాపకులు అందరికీ న్యాయం చేస్తామని తెలియజేయడం జరిగింది అదేవిధంగా రాబోయే రోజులలో శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యా లయం అభివృద్ధికి అఖిల భారతీయ రాష్ట్రీయ సైక్షిక్ మహా సంఘం తరవున తమ సహాయ సహకారాలను అందిస్తామని రాష్ట్ర శాఖ అధ్యక్షులు ప్రొఫెసర్ వై వి రామిరెడ్డి తెలియజేయడం జరిగింది.కార్యక్రమంలో ఏబి ఆర్ ఎస్ ఎం రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ వై వి రామిరెడ్డి, రాష్ట్ర కోశాధికారి ప్రొఫెసర్ ఎం రాజశేఖర్, టిటిడి విద్యాసంస్థల ఇన్చార్జ్ డాక్టర్ వి పద్మావతమ్మ మరియు ప్రతినిధులు డాక్టర్ రంజని, డాక్టర్ జయచంద్ర రెడ్డి, డాక్టర్ రమేష్ ,డాక్టర్ మంజునాథ్, డాక్టర్ షణ్ముఖ మొదలైన వారు పాల్గొనడం జరిగింది.

నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి

- సిఐ రాజశేఖర్

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి మండల పరిధిలోని ప్రజలకు నూతన శుభాకాంక్షలు తెలుపుతు సిఐ రాజశేఖర్ ఓ ప్రకటన విడుదల చేశారు. రానున్న కొద్ది రోజులలో నూతన సంవత్సర సందర్భంగా డిసెంబర్ 31 తేదీన రాత్రి మద్యం తాగి బైక్ నడపడం బైకులపై త్రిబుల్ రైడింగ్ చేస్తూ కేరింతల కొడుతూ బైకులను స్నేక్ డ్రైవింగ్ చేస్తూ తోటి వారికి ఇబ్బంది కలిగిస్తూ అశాంతి వాతావరణం కలిగిం చాలని చూస్తే వారిని గుర్తించి వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని సిఐ రాజశేఖర్ హెచ్చరించారు. రాత్రి 12 తరువాత కేకులు కట్ చేసిన దాన్నులు చేసిన మద్యం సీసాలతో బహిరంగంగా కనిపించినా వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. నూతన సంవత్సర సందర్భంగా అతి ఉత్సాహం చూపిస్తూ ప్రజలకు ఇబ్బంది కలిగించే విధానంగా ప్రవర్తిస్తూ ప్రభుత్వ ఆస్తులు కానీ ప్రజల ఆస్తులు కానీ ధ్వంసం చేసే వారిపై కేసులు నష్టపరిహారం పై చర్యలుంటాయన్నారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పే క్రమంలో అసభ్య సందేశాలు అసభ్య ఫోటోలు పంపించిన చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. నూతన సంవత్సర వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపుకో వాలని చంద్రగిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలీసులు వాహన తనిఖీ లు డ్రంక్ అండ్ డ్రైవ్ విజిబుల్ పోలీసింగ్ నిర్వహించడం జరు గుతుందన్నారు. ఈ నూతన సంవత్సర వేడుకలలో భాగంగా తల్లిదం డ్రులకు విజ్ఞప్తి చేయడం ఏమనగా మీమీ పిల్లలతో సంయుక్త ముగా కుటుంబ సమేతంగా మీ ఇండ్లలోనే వేడుకలు జరుపుకోవాలని సూచించారు. క్షణిక వేశంలో తాత్కాలిక ఆనందం కోసం చేసే చర్యల వల్ల ఏదైనా ప్రమాదం జరిగితే అది మీ కుటుంబంలో తీరని నష్టం కలిగే ప్రమాదం తో పాటు పిల్లల భవిష్యత్తు నాశనం కావడం జరుగుతుందన్నారు.

ఎమ్మెల్యేచే విశాలాంధ్ర కాలమాన పట్టిక ఆవిష్కరణ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి చేతుల మీదుగా శనివారం విశాలాంధ్ర జాతీయ దినపత్రిక 2024వ సంవత్సర కాలమాన పట్టిక ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పత్రికలు ప్రజల అభ్యుదయం కోసం పని చేయాలన్నారు. అదేవిధంగా ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉండాలని ఆయన కోరుకున్నారు. విశాలాంధ్ర దినపత్రిక పేదల పక్షపాతి అని ఆయన కొనియాడారు. నిజాలను నిర్భయంగా రాయడంలో విశాలాంధ్ర ముందు వరుసలో ఉంటుందని శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి కొనియాడారు. ఈ కార్యక్రమంలో ముక్కంటి ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు, మండలి సభ్యులు బుల్లెట్ జయశ్యామ్ రాయల్, మున్నా రాయల్, విశాలాంధ్ర పాత్రికేయులు యల్లంపాటి కోటేశ్వరబాబు, హరీష్ రెడ్డి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

దమ్మున్న పత్రిక విశాలాంధ్ర

-జనసేన నేత కోట చంద్రబాబు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: దమ్మున్న పత్రిక విశాలాంధ్ర అని జనసేన నేత కోట చంద్రబాబు అన్నారు. జనసేన నియోజక వర్గం ఇన్ ఛార్జి వినుత కోటతో కలసి శనివారం ఆయన విశాలాంధ్ర 2024వ సంవత్సర కాలమాన పట్టికను ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా కోట చంద్రబాబు మాట్లాడుతూ... నిజాన్ని నిర్భయంగా రాయడంలో విశాలాంధ్ర పత్రికకు సాటి ఎవరూ రారన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో విశాలాంధ్ర పత్రిక పాత్రికేయులు ప్రాణాలకు తెగించి వార్తలు రాస్తున్నారని చంద్రబాబు కొనియాడారు. విశాలాంధ్ర పత్రిక పేదల పక్షపాతి అని చెప్పడానికి ఇదే నిదర్శమన్నారు. శ్రీకాళహస్తిలో ఏ పత్రికలో రాని కథనాలు విశాలాంధ్రలో ప్రచురితం అవుతున్నాయన్నారు. విశాలాంధ్ర పాత్రికేయుల అంకిత భావానికి, ధైర్య సాహసాలకు ఆయన అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాగే ప్రజల కోసం పని చేయాలని కోట చంద్రబాబు ఆకాంక్షించారు. విశాలాంధ్రకు జనసేన పార్టీ తమవంతు సహకారం అందిస్తుందని ఆయన భరోసా ఇచ్చారు. విశాలాంధ్ర అంటే తమకు ఎంతో ఇష్టమైన పత్రిక అన్నారు. అందుకే ఈ పత్రిక కోసం ఏ త్యాగానికైనా తాము సిద్ధంగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో విశాలాంధ్ర పాత్రికేయులు యల్లంపాటి కోటేశ్వరబాబు, వలిపి శ్రీరాములు, హరీష్ రెడ్డి, వెంకటేష్, జనసేన నేతలు, వీర మహిళలు పాల్గొన్నారు.

రైతు పక్షపాతి జగనన్న

తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

విశాలాంధ్ర - పాకాల : రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రైతు పక్షపాతి అని తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి తెలిపారు. శనివారం పాకాల మండలంలోని దామల చెరువు వారపు సంత లోని రైతులకు మోహిత్ రెడ్డి చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సంతలో పర్యటించి రైతులతో మాట్లాడారు . రైతుల కష్టం విలువ తెలిసిన వ్యక్తి జగనన్న అని అందుకే ప్రతి ఏడాది వైయస్సార్ రైతు భరోసా అందిస్తున్నారని , గ్రామాలలోనే రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి నాణ్యమైన ఎరువులు, విత్తనాలు అందిస్తున్నారని చెప్పారు . ప్రకృతి విపత్తుల వలన పంట నష్టపోయిన రైతులకు అదే సీజన్లోనే పంట నష్టపరిహారాన్ని అందిస్తూ వ్యవసాయానికి చేయూతనిస్తున్నారన్నారు. రైతులందరూ వచ్చే ఎన్నికలలో వైకాపాకు ఓట్లు వేసి మరల జగనన్న ముఖ్యమంత్రి అయ్యేలా చూడాలని వారిని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు అధిక సంఖ్యలో వైకాపా నాయకులు పాల్గొన్నారు.

ఎన్నికల హామీలు నెరవేర్చని సీఎం జగన్

టీడీపీ రాష్ట్ర కార్యదర్శి శీలం కిరణ్ కుమార్

విశాలాంధ్ర - గూడూరు : ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు 730 కాగా వాటిలో కేవలం 21 మాత్రమే అమలు చేశారని టిడిపి రాష్ట్ర కమిటీ నాయకుడు శీలం కిరణ్ కుమార్ ఆరోపించారు. శనివారం గూడూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నవరత్నాలు, వైసిపి ఎన్నికల మేనిఫెస్టో, జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీలల్లో 85 శాతం విఫలమైన పోస్టర్లను టిడిపి నాయకులు శనివారం విడుదల చేశారు. గూడూరు పట్టణంలోని టిడిపి కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో టిడిపి రాష్ట్ర కమిటీ నాయకుడు శీలం కిరణ్ కుమార్ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీల వివరాలను వెల్లడించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో ఏ మూల ఆయన పర్యటించినా, సభ నిర్వహించినా తాము ఇచ్చిన హామీలల్లో 99.5 శాతం పూర్తి చేశామని అబద్ధాలు చెబుతున్నారని గణాంకాలతో వివరించారు. గూడూరు మున్సిపాలిటీకి తాగునీటి సరఫరా కోసం 18 కోట్ల రూపాయల నిధులతో చేపట్టిన పనులను కూడా వైసిపి ప్రభుత్వం రద్దు చేసిందని ఆరోపించారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు వైసిపి మోసాలపై ప్రజలకు వివరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షుడు శ్రీనివాసులు, భాస్కర్ రెడ్డి, వెంకటేశ్వర్లు రాజు, ఇజ్రాయిల్ కుమార్, రవీందర్ రెడ్డి, రహీం, పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆర్డీఓ కిరణ్ కుమార్ ?



విశాలాంధ్ర - గూడూరు : గూడూరు అసెంబ్లీ నియోజకవర్గ వైకాపా అభ్యర్థిగా గూడూరు ఆర్డీఓ కిరణ్ కుమార్ కు ఖరారైయినట్లు విశ్వసనీయ సమాచారం. రీజనల్ కోఆర్డినేటర్ విజయ్ సాయి రెడ్డి, రాష్ట్ర మంత్రి పార్టీలో కీలక పాత్ర పోషించే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, జగన్మోహన్ రెడ్డికి ముఖ్య అనుచరుడిగా ఉన్న చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిల మద్దతుతోపాటు, సర్వే నివేదికలు కూడా కిరణ్ కుమార్ అభ్యర్థిత్వానికి మొగ్గుగా ఉన్నట్లు సమాచారం. దాదాపు కిరణ్ కుమార్ పేరు అధిష్టానం నేడో, రేపో ప్రకటించనున్నట్లు తెలిసింది. నియోజకవర్గంలో పనిచేసే అధికారిగా మంచి గుర్తింపు రావడం, సమస్యలను సత్వరం పరిష్కరించే అధికారికంగా పేరు రావడంతో ఆయన వైపే వైకాపా అధిష్టానం మొగ్గు చూపుతుందని రాజకీయ పరిశీలకులు అంటున్నారు. ఇక అధికారికంగా ప్రకటించడమే తరువాయి. దాదాపు కిరణ్ కుమార్ పేరు ఖరారైనట్లేనని వైకాపా ముఖ్య నాయకులు నుండి తెలిసింది. అధికారిక ప్రకటన కోసం వేసి చూడాల్సిందే.. టిడిపి అభ్యర్థికి సరైన పోటీ కిరణ్ కుమార్ అని రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. మరి రెండు రోజుల్లో అధికారిక పర్యటన రానుందని సమాచారం.

అసైన్డ్ భూముల చట్ట సవరణను ఉప సంహరించుకోవాలి

పేదలకు ప్రభుత్వ భూములు పంచాలి

అఖిల భారత రైతు కూలీ సంఘం 3వ మహాసభ డిమాండ్

మహాసభ ముఖ్య అతిధిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్టిపాటి వెంకటేశ్వర్లు

విశాలాంధ్ర - గూడూరు : అసైన్డ్ భూముల చట్ట సవరణను ఉప సంహరించుకోవాలని, పేదలకు ప్రభుత్వ భూములు పంచాలని ఎఐకెఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్టిపాటి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. తిరుపతి జిల్లా గూడూరు పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో అఖిల భారత రైతు కూలీ సంఘం మూడవ మహాసభ నిర్వహించారు.పట్టణంలోని పాతబస్టాండు ప్రాంతంలో ఉన్న విశ్రాంత ఉద్యోగుల భవనంలో అఖిల భారత రైతు కూలీ సంఘం మూడవ మహాసభ డీపీ. పోలయ్య అద్యక్షతన నిర్వహించారు. ముం దుగా జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్టిపాటి వెంకటేశ్వర్లు తదితరులు మాట్లాడుతూ నాలుగు దశాబ్దాలుగా ఎన్నో పోరాటాలతో పేదలు పోరాడి సాధించుకున్న అసైన్డ్ భూముల చట్టాన్ని జగన్ ప్రభుత్వం సవరించి భూస్వాములకు, పెత్తందార్లకు మేలు చేయాలని చూస్తోందని తెలిపారు. అసైన్డ్ భూముల చట్ట సవరణను ఉప సంహరించుకునేంతవరకు పోరాటం చేస్తామన్నారు. దళితులు, గిరిజనులను వైకాపా ప్రభుత్వం మోసం చేస్తోందని వారు వివరించారు. ఈ సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ మహా సభలో రాష్ట్ర నాయకులు నాంచార్లు, సీఎస్. సాగర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సరోజమ్మ మృతికి చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి నివాళులు..!

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : తిరుపతి రూరల్ మండలం వేమూరు గ్రామ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత శివారెడ్డి తల్లి, బ్రాహ్మణ పట్టు ఎంపీటీసీ యోగా నంద రెడ్డికి అమ్మమ్మ అయిన సరోజమ్మ మృతి చెందారు. ఆ సమాచారం తెలుసుకున్న చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కుమారుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి శనివారం గ్రామానికి వెళ్ళి ఆమె భౌతిక కాయానికి ఘన నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు.

ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ర్యాలీ

విశాలాంధ్ర - తిరుపతి : ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ పిలుపు మేరకు వెంకటగిరి మున్సిపాలిటీ కార్మికులు జనవరి 3 వ తేది నుంచి రాష్ట్రవ్యాప్తంగా జరిగే సమ్మెను జయప్రదం చేయాలని ర్యాలీ ప్రదర్శనలు చేయటం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బాలకృష్ణ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కల్లూరు, టౌన్ కార్యదర్శి. చిందుకూరు బాలాజీ నాయకులు నరేష్ ,నాగేశ్వరరావు, ఈశ్వరయ్య సుధాకర్ ,చక్రి ,తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

విశాలాంధ్ర - గూడూరు : వాహన చోదకులు ప్రతి ఒక్కరూ నియమాలను పాటిస్తూ రాకపోకలు సాగించాలని ఒకటవ పట్టణ ఎస్ఐ పుల్లారావు సూచించారు. సరైన పత్రాలు లేకుండా ప్రయాణి ంచినా, ట్రాఫిక్ నియమాలను అతిక్రమించినా చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. శనివారం స్థానిక సాధుపేట సెంటర్ లో ఆయన ద్విచక్ర వాహనదారుల వద్ద పత్రాలు పరిశీలించారు. సరైన పత్రాలు లేని వాహన దారులకు కౌన్సిలింగ్ నిర్వహించి పంపారు.

వినూత్న రీతిలో అంగన్వాడీల ఆందోళన

విశాలాంధ్ర-కోట:: తమ న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభు త్వం వెంటనే పరిష్కరించాలంటూ శనివారం అంగన్వాడీలు కోలా టన్రృత్యం చేస్తూ ఆందోళన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దీర్ఘకాలికంగా తాము ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించి తమకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోట,వాకాడు,చిట్టమూరు మండలాల అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు పాల్గొన్నారు.

పదవ తరగతిలో నూరు శాతం ఫలితాలు సాధించాలి

విశాలాంధ్ర-కోట: పదోతరగతి పరీక్షల్లో నూరుశాతం ఉత్తీర్ణతసాధించాలని జిల్లా బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ బి.భాస్కర్ రెడ్డి కోరారు.స్థానిక బిసి బాయ్స్ హాస్టల్ ను శనివారం తనిఖీచేశారు. ఈసందర్భంగా విద్యార్థులకు అందుతున్న మెనూను అడిగితెలుసుకున్నారు,రికార్డులను పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడు తూ ప్రతి విద్యార్థి పట్టుదల,క్రమశిక్షణతో చదివి నూరుశాతం ఉత్తీర్ణతసాధించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వార్డెన్ శ్రీనివాసులు ఉన్నారు.

అంబేద్కర్ భవనం సందర్శించిన యస్సి కమీషన్ మాజీ సభ్యుడు

విశాలాంధ్ర - చౌడేపల్లి : మండలం లోని అంబేద్కర్ భవనాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యస్సి కమీషన్ మాజీ సభ్యులు కట్టెపోగు బసవరావు సందర్శించారు.ఈ సందర్భముగా చౌడేపల్లి మండల యస్సి నాయకులు ఆయనకు దుశ్శాలువతో సత్కరించారు.ఈ సందర్భముగా బసవ రావు మాట్లాడుతూ మండలం లో ఇలాంటి భవనం ఉండటం వలన మన యస్సి లు ఏదైనా సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలన్నా,ఏదైనా కార్యక్రమాలు చేసుకోవాలన్నా ఉపయోగపడు తుందని కట్టెపోగు బసవ రావు అన్నారు. ఈ కార్యక్రమం లో బ్యాంకు రెడ్డెప్ప,ఉత్తరాది హరిప్రసాద్,పొదలపల్లి రమణ,యస్సి సెల్ అధ్యక్షులు గోవిందయ్య,గుండ్లూరు కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

వై నాట్ 175 కు మద్దత్తుగా మాజీ యస్సి కమీషన్ సభ్యుడు పాదయాత్ర

విశాలాంధ్ర - చౌడేపల్లి : వై నాట్ 175 కు మద్దత్తుగా మాజీ యస్సి కమీషన్ సభ్యులు కట్టెపోగు బసవ రావు అతని అనుచరులు డేవిడ్ ,రాజేష్,శ్రీనాథ్,విజయ్ ,మోహన్,ధర్మతేజ,శేషయ్య లతో కలిసి ఇడుపులపాయనుండి ఇచ్ఛాపురం వరకు పాదయాత్ర చేస్తున్న నేప థ్యంలో గత నలభై రోజులు గా నంద్యాల,కర్నూలు,అనంతపురం ,మదనపల్లె మీదుగా నేడు చౌడేపల్లి కి పాదయాత్ర చేరుకున్న సంద ర్భముగా బస్టాండ్ లో గల డాక్టర్ .వై.యస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహా నికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు.ఈ సందర్భముగా మాజీ యస్సి కమీషన్ సభ్యులు కట్టెపోగు బసవ రావు మాట్లాడుతూ వై నాట్ 175 నియోజక వర్గాలలో ఎందుకు వై.కా.పా జెండా ఎగరవేయకూ డదు.అంటూ కరోనా మహమ్మారి వలన ప్రజలు ఇబ్బందులు పడుతుంటే వైద్యసేవలు అందించి ప్రజలను కాపాడిన ఘనత మన జగన్మోహన్ రెడ్డి దే అని,ఒక్కొక్క సచివాలయం లో దాదాపు 15 ఉద్యోగాలు ఇచ్చి ,దాదాపు 10మంది వాలంటీర్లను ఏర్పాటు చేసి ప్రతి కుటుంబానికి కావలసిన కనీస అవసరాలు తీర్చి యావత్ భారత దేశం లోనే సచివాలయ వ్యవస్థ,వాలంటీర్ వ్యవస్థ ఆదర్శంగా నిలిపినందుకు వై నాట్ 175 అని అన్నారు.ఇంతటి ఘనత సాధించిన మన ముఖ్యమంత్రికి రాబోయే ఎన్నికల్లో 175 స్థానాలలో ఫ్యాను గుర్తుకు ఓట్లువేయించి ఆయనకు బహుమతి గా 175 నియోజక వర్గాలు ఇవ్వాలని,అందుకోసరం ఇడుపుల పాయ నుండి ఇచ్ఛాపురం వరకు 2000 కిలో మీటర్లు పాదయాత్ర చేస్తున్నానని బసవ రావు పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో చౌడేపల్లి యం.పి.పి గాజుల రామ్మూర్తి,ఆసుపత్రి అభివృద్ది కమిటీ చైర్మన్ కళ్యాణ్ భరత్,చౌడేపల్లి సర్పంచ్ వరుణ్,యస్సి సెల్ మండలాధ్యక్షులు వి.గోవిందయ్య, ఉపస ర్పంచ్ అల్తాఫ్,జంగాల పల్లి వెంకటరమణ,బ్యాంకు రెడ్డెప్ప,పొదలపల్లి రమణ,గుండ్లూరు కృష్ణమూర్తి,తదితరులు పాల్గొన్నారు.అనంతరం పాదయాత్రను చౌడేపల్లి నుండి సోమల వైపు సాగనంపారు.

ప్రకృతి వ్యవసాయాని దే భవిష్యత్తు

- డి ఆర్ డి ఎ పి డి తులసి

విశాలాంధ్ర- చిత్తూరు: ప్రకృతి వ్యవసాయానికి మంచి భవిష్యత్తు ఉందని చిత్తూరు జిల్లా డిఆర్డిఏ పిడి తులసి తెలిపారు. శనివారం రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో పెనుమూరు మండల పరిధిలోని మని యానం పల్లి చీర్లగ పల్లి లో పలువురు రైతులు ప్రకృతి వ్యవసాయ విధానంపై సాగు చేస్తున్న పలు పంటలను క్షేత్రస్థాయిలో స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ద్రవ జీవామృతము, పంచగవ్య, తదితర ప్రకృతి వ్యవసాయానికి సంబంధించి ప్రకృతి ఎరువులు తయారీ విధానాన్ని పరిశీలించారు. దీనిపై రైతు సాధికార సంస్థ ప్రతినిధులు ప్రకృతి వ్యవసాయంపై పలు స్వయం సహాయ సంఘ సభ్యులకు అవగాహన కల్పించారు . ఈ సందర్భంగా డిఆర్డిఏ పీడీ తులసి మాట్లాడుతూ నేడు రసానికి ఎరువుల వినియోగ పంట ఉత్పత్తులతో అనేక అనర్థాలు చోటు చేసుకుంటున్న నేపథ్యంలో ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులకు మంచి డిమాండ్ నెలకొందన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆదాయాన్ని ప్రకృతి వ్యవసాయ విధానం వల్ల సాధించవచ్చునని తెలిపారు. నేడు ప్రపంచవ్యాప్తంగా ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులకు మంచి డిమాండ్ ఉందని చెప్పారు. దీని దృష్టిలో ఉంచుకొని స్థానికంగా ఉన్న వనరులను సద్వినియం చేసుకొని ప్రకృతి వ్యవసాయం పట్ల ప్రతి ఒక్కరూ మక్కువ చూపాలన్నారు. వ్యవసాయం లాభసాటిగా మారాలంటే ప్రతి ఒక్కరూ ప్రకృతి వ్యవసాయం పట్ల మక్కువ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఎంలు వెంకటేష్, రవి ,ఏపీఎం లుసూరి, మధు, ఆర్ వై ఎస్ ఎస్ డి పి ఎం ,వాసు. పలువురు స్వయం సహాయక సంఘ సభ్యులు, మండల సమాఖ్య ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

రేషన్ డీలర్లు, ఎండియూ ఆపరేటర్లు సమన్వయంతో రేషన్ పంపిణీ చేయాలి

విశాలాంధ్ర -పులిచెర్ల-కల్లూరు:- రేషన్ డీలర్లు ఎండియూ ఆపరేటర్లు ,వాలంటీర్లు నిత్యవసర సరుకులు కార్డుదారులకు సమన్వయంతో పంపిణీ చేయాలని డిప్యూటీ తహశీల్దార్ త్యాగరాజు అన్నారు. పులిచెర్ల తహశీల్దార్ కార్యాలయంలో శనివారం రేషన్ డీలర్లు, వాలంటీర్లు, ఎండియు ఆపరేటర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డిప్యూటీ తహశీల్దార్ మాట్లాడుతూ ప్రతినెల 1వ తేదీ కార్డుదారులకు సరుకులు పంపిణీ చేయాలని వాలంటీర్ల, ఎం డి యూ సహకారంతో ప్రజలకు పంపిణీ చేసే విధంగా ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసిందని అందుకు అనుగుణంగా అందరూ సమన్వయంతో సరుకులు పంపిణీ చేయాలని అన్నారు. ప్రతి రేషన్ డీలరు ఎమ్ ఎల్ ఎస్ పాయింట్ కి తమ క్వాంటిటీని వెయిటేజ్ సహాయంతో తీసుకురావాలని సూచించారు. రేషన్ డీలర్లకు ఎండియూ ఆపరేటర్లకు సమస్యలు ఎదురైతే అధికారుల దృష్టికి వెంటనే తీసుకురావాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్ ఐ దొరస్వామి,రేషన్ డీలర్లు, ఎండిఓ ఆపరేటర్లు పాల్గొన్నారు.

యూటిఎఫ్ క్యాలెండర్ విడుదల

విశాలాంధ్ర - వరదయ్యపాలెం : వరదయ్యపాళెం నందు 2024 సంవత్సరపు యూటిఎఫ్ డైరీ,క్యాలెండర్ లను లు సరస్వతీ మేడమ్ గారు, గున్నయ్య గారు,ప్రధానో పాధ్యాయులు రమణయ్య ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి శశికు మార్, సురేష్ భగవాన్, గౌరవ అధ్యక్ష లు రాజమోహన్ బాబు, బుచ్చేంద్రబాబు ,కొండలరావు,మునిరాజ,సూర్యనారాయణ, ,రూపస్,రామారావు, సునీల్,కస్తూరయ్య,తిరుపతి నాయుడు,భాస్కర్, తాత బాబు,హిమంత్ రావు,శ్రీనివాస రావు,కృష్ణ మూర్తి,మేఘవల్లి, శివారెడ్డి,అప్పారావు, దేవదాసు తదితరులు పాల్గొన్నారు.

కొత్తపెన్షన్ల పంపిణీ పై అవగాహన

విశాలాంధ్ర చౌడేపల్లి : మండలం లోని గ్రామ పంచాయతీ కార్యదర్శులకు,సర్పం చులకు.ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు,,యం.పి.టి.సి లకు,కన్వీనర్లకు వాలంటీర్లకు కొత్త పెన్షన్లు మరి యు కొత్తపెన్షన్ల పంపిణీ అవగాహన శిక్షణా కార్యక్రమం స్థానిక మండల పరిషత్ అభివృద్ది అధికారి వారి కార్యాలయం లో దుర్గసముద్రం,ఏ.కొత్తకోట, చారాల, చౌడేపల్లి,గడ్డం వారిపల్లి,పరికి దొన గ్రామపంచాయతీలు రేపు ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నం 1 గంటవరకు కాటిపేరి, దిగువపల్లి,కాగతి, అమినిగుంట

చంద్రబాబునాయుడుతోనే సుపరిపాలన

-గాలి చలపతినాయుడు

విశాలాంధ్ర-తొట్టంబేడు: తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడుతోనే సుపరిపాలన సాధ్యమని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతినాయుడు చెప్పారు. తొట్టంబేడు పంచాయతీ పరిధిలో శనివారం 'బాబు షూరిటీ-భవిష్యత్తుకు గ్యారంటీ' కార్యక్రమం నిర్వహించారు. గాలి చలపతినాయుడుకు స్థానికులు ఘన స్వాగతం పలికారు. ఆయన ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకు న్నారు. వైసీపీ పాలనలో తాము పడుతున్న బాధలను గురించి ప్రజలు ఆయనకు వివరించారు. ఈ సందర్భంగా గాలి చలపతినాయుడు మాట్లా డుతూ... వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందన్నారు. రాష్ట్రంలో అరాచకం, అక్రమాలు, దౌర్జన్యాలు, భూ కబ్జాలు పెరిగి పోయాయన్నారు. ప్రజలు స్వేచ్ఛగా జీవించలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. భావ ప్రకటన స్వేచ్ఛ పూర్తిగా హరించారన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచేయడంతో సామాన్యుల బతుకు ప్రశ్నార్థకంగా మారిందన్నారు. ఇలాంటి పరిస్థితులు మారా లన్నా... ప్రజలు సుఖ సంతోషాలతో బతకాలన్నా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన పార్టీ ఉమ్మడి అభ్యర్థులను గెలిపిం చాలని ఆయన కోరారు. ఉమ్మడి మేనిఫెస్టో గురించి ప్రజలకు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో బూత్ ఇన్ ఛార్జి, కుమార్ నాయుడు, విజయ, పురుషోత్తం నాయుడు, ఐటీడీపీ సునీల్ కుమార్, టీడీపీ సీని యర్ నేత చలమారెడ్డి, లక్ష్మమ్మ, జయలక్ష్మి, బాలాజీ, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు విద్యార్థులు మొక్కలు పంపిణీ

విశాలాంధ్ర -పులిచెర్ల-కల్లూరు:- పులిచెర్ల మండలం కల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు శనివారం రెడ్ క్రాస్ సమన్వ యకర్త వెంకట సిద్దుల ఆధ్వర్యంలో విద్యార్థులు మొక్కలను పంపిణీ చేసినట్లు హెచ్ఎం శ్రీవాణి తెలిపారు. ఈ సందర్భంగా హెచ్ఎం శ్రీవాణి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో విద్యా ర్థులు భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపా ధ్యాయులు వేణుగోపాల్, ప్రకాష్, వెంకటరమణారెడ్డి, ఈశ్వరయ్య, సైదుల్లా సాహెబ్, సుభాషిని ,పద్మ వేణి తదితరులు పాల్గొన్నారు.

19వ రోజు అంగన్వాడీలు సమ్మె

విశాలాంధ్ర - కార్వేటినగరం : కార్వేటి నగరం ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని కార్వేటినగరం, వెదురు కుప్పం, శ్రీరం గరాజపురం మండలాలకు చెందిన అంగన్వాడి కార్యకర్తలు, హెల్పర్లు, కార్వేటి నగరం ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భ ంగా సిఐటియు కార్యదర్శి మమత ఏఐటీయూసీ ప్రధాన కార్య దర్శి రాధమ్మలు మాట్లాడుతూ సమ్మె చేస్తున్న ప్రభు త్వం తమ కోరికలను పరిష్కరించి లేదని ఆవేదనవ్యక్తంచేశారు. తాము న్యాయమైన కోరికలను ప్రభుత్వం స్పందించలేదని ఆరోపించారు. యూనియన్ సంఘ నాయకురాలు జీవ, రాణి, సుగుణ, యువ రాణి,లక్ష్మీ నరసమ్మ, ఉమా, వల్లెమ్మ, మూడు మండలాలకు సంబం ధించినకార్యకర్తలుహెల్పర్లువర్కర్స్‌పాల్గొన్నారు.

ఆడుదాం..ఆంధ్రా'లో ఉప్పొంగిన ఉత్సాహం

హోరా హోరీగా తలపడుతున్న క్రీడాకారులు

విశాలాంధ్ర -బాలాయపల్లి : క్రీడా సంస్కృతిని, క్రీడా స్ఫూర్తిని గ్రామ స్థాయి నుండి పెంచడానికి, తద్వారా ఆరోగ్యకర జీవనశైలి పట్ల ప్రజల్లో అవగాహన పెంచడానికి ఆడుదాం ఆంధ్ర కన్నా గొప్ప వేదిక ఉండబో దని వైస్సార్సీపీ మండల అధ్యక్షులు వెందోటి కార్తీక్ రెడ్డి తెలిపారు. మండలంలోని జయంపు లో శనివారం ఆడుదాం ఆంధ్ర క్రీడలలో పాల్గొన్నారు. ఆరోగ్య సమాజం సాధనలో ఈ కార్యక్రమం కీలకం కానుందని ఆయన చెప్పారు. కార్పొరేట్ చదువుల్లో క్రీడలకు కనీస ప్రాముఖ్యత ఇవ్వకపోవడం వల్ల భౌతికంగా, మానసికంగా వారు బలహీనులుగా తయారవుతు న్నారని అభిప్రాయపడ్డారు. ప్రజల్లో శారీరక ఆరోగ్యం పట్ల, ఫిట్ నెస్ పట్ల అవగాహన పెంచాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. శారీరక ఆరోగ్యం పట్ల శ్రద్ధ పెంచడానికి ఆడుదాం ఆంధ్ర తోడ్పడగలదన్నారు.క్రీడాకారులను ఉత్సాహ పరచడానికి ఆయన కాసేపు క్రికెట్ ఆడి క్రీడాకారుల్లో కలిసి పోవడం అందరిని ఆకట్టుకుంది కార్యక్రమం లో వైసీపీ నాయకులు కాటూరు ప్రసాద్ రెడ్డి సర్పంచ్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరి నశించాలి

సంఘీభావం తెలిపిన అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కె ప్రేమ



విశాలాంధ్ర - నగిరి : అంగన్వాడి ప్రాజెక్టు 19వ రోజు సమ్మె సందర్భంగా ఈరోజు సంఘీభావం తెలిపిన అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కె ప్రేమ.అంగన్వాడీలపై రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరి నశిం చాలి మహిళా కార్మికులని చూడకుండా రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి సమస్యలను చర్చలకు పిలిచి పరిష్కరించకుండా పనులకెళ్లండి లేకపోతే ఉద్యోగం నుంచి తొలగిస్తామని చెప్పి బెదిరించడానికి తీవ్రంగా ఖండిస్తున్నాము ఈరోజు ధరలు కనుగుణంగా జీతాలు పెంచాల్సిన ప్రభుత్వానికి చిత్తశుద్ది లేదా అని అడుగుతున్నాము మంత్రులకి ఎమ్మెల్యేలకు మాత్రం విపరీతమైన జీతాలు పెంచుకున్నప్పుడు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇబ్బందుల్లో ఉందని ఈ ప్రభుత్వానికి తెలియదా? కావున ఇప్పటికైనా ప్రభుత్వం అంగన్వాడి సమస్యను సున్నితంగా పరిష్కరించాలని కోరుతున్నాము లేని పక్షంలో ప్రభుత్వం ప్రత్యామ్నాయని వెతుక్కుంటే మేము కూడా రాబోయే రెండు మూడు నెలల్లో ప్రత్యామ్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని ఈ ప్రభుత్వానికి హెచ్చరించారు. అంగన్వాడి వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రేమ ఏ ఐ టి యు సి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య ఏఐటియుసి నాయకులు వెలన నాగామి ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

29వ రోజు జనసేన విజయ యాత్ర

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : ఏపి నీడ్స్ పవన్‌కల్యాణ్ - జనసేన విజయ యాత్ర 29 వ రోజు శ్రీకాళహస్తి నియోజకవర్గంలో జనసేన ఇంఛార్జి వినుత కోటాను శనివారం నిర్వహించారు. వినుత కోటా శ్రీకాళహస్తి నియోజకవర్గం, తొట్టంబేడు మండలం, కారా కొల్లు పంచాయతీ లోని దొంగలముడురు , కారా కొల్లు హరిజనవాడ గ్రామాల్లో ఇంటింటికీ ప్రచారం నిర్వహించి ఉమ్మడి మినీ మానిఫెస్టోను ప్రజలకు వివరించారు. రాష్ట్రానికి పవన్ కళ్యాణ్ నాయకత్వం అవశ్యకతను వివరించారు. ప్రజలకు ఈ వైసీపీ ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే బియ్యపు మదుసుధన్ రెడ్డి చేస్తున్న అవినీతి, అక్రమాలను, దోపిడీలను గురించి తెలియజేశారు. రానున్న ఎన్నికల్లో జనసేన - టీడీపీ ఉమ్మడి ప్రభుత్వంను ఆశీర్వదించాలని, తద్వారా రాష్ట్ర అభివృద్ధి కి సహకరించాలని కోరారు. గ్రామం లో తుఫాను వల్ల తీవ్రంగా ఇబ్బందులు పడ్డామని, 2500 నష్ట పరిహారం ఇస్తామన్న డబ్బులు ఎవ్వరికీ ఇవ్వలేదని తెలిపారు. వారం రోజులు పనులు లేక తిండి లేక ఇబ్బందులు పడ్డామని తెలిపారు. కనీసం రేషన్ బియ్యం కూడా ఇవ్వలేదని తెలిపారు. ఆపదలో పేదలకు ఇచ్చే సహా యం కూడా నొక్కేసారని ప్రజలు తెలిపారు. మోసపూరిత ప్రభుత్వాన్ని తప్పక సాగనంపు తాం అని ప్రజలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తొట్టంబేడు మండల ప్రధాన కార్యదర్శి పేట చంద్ర శేఖర్, గ్రామంలో జనసైనికులు, లీలా ప్రసాద్, గణేష్, నాయకులు ఐటీ కోఆర్డినేటర్ కావలి శివకుమార్, నాయకులు రవికుమార్ రెడ్డి, లక్ష్మి, రాజ్య లక్ష్మి, శారద, పేట చిరంజీవి, గురవ య్య, మునయ్య, సురేష్ జనసైనికులు హేమంత్, తులసీ, శేషాద్రి, విజయ్, పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు.

పిఆర్‌టియు రాష్ట్ర కార్యదర్శిగా జోగి గురుమూర్తి

విశాలాంధ్ర - కార్వేటినగరం : పి ఆర్ టి యు రాష్ట్ర కార్యదర్శిగా కార్వేటినగరం గ్రామవాసి పాదిరికుప్పం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులకు జోగి గురుమూర్తి నియమితులయ్యారు. ఈ సందర్భంగా గురుమూర్తి మాట్లాడుతూ విజయవాడలో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఈ నియామకం జారి జరిగిందన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పట్ల పరిష్కరించిడానికి కృషి చేస్తానని తెలిపారు. తన ఎన్నికలకు సహకరించిన పిఆర్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిరిప్రసాద్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. గురుమూర్తి ఎన్నికల పట్ల మండలంలో ఉపాధ్యాయులు,సంఘం నాయకులు వివిధ సంఘ నాయకులు వర్షం వ్యక్తం చేశారు.

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయండి

విశాలాంధ్ర - కార్వేటినగరం: ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని మండల విద్యాశాఖ అధికారులు విజయకుమార్, మనోజ్కుమార్ అన్నారు. శనివారం ఎంఈవో కార్యాలయం ఆవరణంలో 2024 యూటీఎఫ్ నూతన కాలమానపట్టికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఈవోలు మాట్లాడుతూ ప్రభుత్వం అవలంబిస్తున్న నూతన విద్యావిధాన్ని విద్యార్థులకు అందించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఆనంతరం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాబర్టు. జయశంకర్ మాట్లాడుతూ యూటీఎఫ్ ఆవిర్భావం నుండి ఉపాధ్యాయుల సమస్యలపై ఆహర్నిశలు కృషి చేస్తోందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు వెంకటేష్, జ్యోతి, మండల గౌరవ అధ్యక్షుడు వేణుగోపాల్. ఉపాధ్యాయులు ఎల్లయ్య పలువురు పాల్గొన్నారు.

టీడీపీ అధికారంలోకి వస్తేనే రాష్ట్ర అభివృద్ధి

జిల్లా యాదవ సాధికార సమితి అధ్యక్షులు శ్రీధర్ యాదవ్

విశాలాంధ్ర - గంగాధర - నెల్లూరు : టీడీపీ అధికారంలోకి వస్తేనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని జిల్లా యాదవ సాధికార సమితి అధ్యక్షులు శ్రీధర్ యాదవ్ ప్రజలను కోరారు. మండలంలోని నెల్లే పల్లె దళితవాడలో మాజీ ఎంపీటీసీ సభ్యురాలు కృష్ణమ్మ , గ్రామ కమిటీ అధ్యక్షులు వెంకటేష్ యాదవ్ తదితరులతో కలిసి ఆయన ఇంటింటికి వెళ్లి బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ టిడిపి కరపత్రాలను అందజేసి రానున్న ఎన్నికల్లో టిడిపి కి మద్దతుగా నిలవాలని, టిడిపి అభ్యర్థి డాక్టర్ థామస్ ను మ్మెల్లేగా గెలిపించాలని ప్రజలను కోరారు

బెదిరింపులు, దౌర్జన్యాలు, అవినీతి, అక్రమాలు

వ్యవస్థలను అడ్డంపెట్టుకుని ఇష్టారాజ్యంగా పాలన :టీడీపీ మహిళా నేత "పులివర్తి సుధారెడ్డి

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కనుసన్నల్లో దౌర్జన్యాలు, అవినీతి, అక్రమాలు, అక్రమ కేసులకు వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఏర్పడిందని చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి, తెలుగుదేశం పార్టీ చిత్తూరు పార్లమెంటరీ అధ్యక్షుడు పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధారెడ్డి అన్నారు. "మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని " బాబు షూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ" కార్యక్రమంలో భాగంగా శనివారం చంద్రగిరి పట్టణం, విజయనగర్ కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా మండల నాయకులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. ఇంటింటికి తిరుగుతూ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పాలనలో వ్యవస్థలను అడ్డం పెట్టుకొని టీడీపీ ఓటు బ్యాంకును దెబ్బతీసే విధంగా పార్టీ సానుభూతిపరుల ఓట్లను అనైతికంగా తొలగిస్తున్నారు. ఎన్నికల కమిషన్ సూచనల మేరకు పనిచేయాల్సిన అధికారులు ఎమ్మెల్యే చెవిరెడ్డి చెప్పిందే చట్టంగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే ఆధారాలతో సహా ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశామని ఖచ్చితంగా చర్యలు తీసుకుంటారని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. సంక్షేమం, అభివృద్ధి "పులివర్తి నాని"తోనే సాధ్యమన్నారు. ఎలాంటి అవినీతి ఆరోపణలు లేకుండా నిత్యం ప్రజా సమస్యలపై గళమెత్తుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని తోనే సంక్షేమం, అభివృద్ధి రెండు సాధ్యమని పులివర్తి సుధారెడ్డి పేర్కొన్నారు. ఈ ప్రభుత్వ పాలనలో సామాన్యులు సంతోషంగా బతికే పరిస్థితి లేదన్నారు. మినీ మేనిఫెస్టో ద్వారా ఒక్కో కుటుంబానికి ఏటా రూ.1.22 లక్షలు ఆర్థికసాయం అందుతుందని అంతేకాదు అదనంగా 3 గ్యాస్ సిలిండర్లు, మహిళ లకు ఉచిత బస్సు ప్రయాణం కలుగుతుందని చెప్పారు.రాష్ట్ర సంపద పెంచాలన్న, పేదలకు పంచాలన్నా చంద్రబాబుతోనే సాధ్యం అని స్పష్టం చేశారు. చంద్రగిరిలో శాంతిభద్రతలు కరవయ్యాయని అన్నారు. ఎన్ని కుట్రలు చేసినా ఈసారి చంద్రగిరిలో తెలుగుదేశం పార్టీ జెండా ఎగరడం ఖాయమని పులివర్తి సుధారెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

మచ్చలేని మంత్రికి మరల సీటు

విశాలాంధ్ర - కార్వేటినగరం : గంగాధర నెల్లూరు నియోజకవర్గ వైసిపి పార్టీ ఎమ్మెల్యే టికెట్ డిప్యూటీ సీఎం నారాయణస్వామికి దక్కడం అదృష్టమని అన్నూరు సర్పంచ్ సుందర్ రాజ్ (ఆదాం)అన్నారు. శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మచ్చలేని మంత్రిగా నారాయణస్వామి ప్రజలకు సేవ చేయడమే మరల ఆయనకే టికెట్ అదిస్థానం ప్రక టించడం పై వర్షం వ్యక్తం చేశారు. కొందరు టికెట్ రాదు అన్ని చెప్పడం సవాబు కాదన్నారు. జీడి నెల్లూరు నియోజకవర్గ ఓటర్లు మరల నారాయణస్వామిని అత్యధిక మెజారిటీతో గెలిపిస్తారని ఆశాభం వ్యక్తం చేశారు. కలిసికట్టుగా పనిచేసి ఎమ్మెల్యేగా గెలుచుకుంటామని సర్పంచ్ సుందర్ రాజ్ పేర్కొన్నారు.

క్రీడాకారులకు క్రీడా పరికరాలు పంపిణీ

విశాలాంధ్ర-పులిచెర్ల-కల్లూరు:-పులిచెర్ల మండలం దిగువపోకలవారిపల్లె సచివాలయంలో శనివారం ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా క్రీడాకారులకు క్రీడా పరికరాలు పంపిణీ చేసినట్లు సర్పంచ్ ఉమాదేవి గంగయ్య, ఎంపీటీసీ పోకల చంద్ర తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసం సాధ్యమవుతుందని అన్నారు .ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు దామోదర్ రెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

తూకాలలో అక్రమాలు జరిగితే

కఠిన చర్యలు తప్పవు

విశాలాంధ్ర - గంగాధర్ నెల్లూరు : తూకాలలో అక్రమాలు జరిగితే కఠిన చర్యలు తప్పవు అని లీగల్ మెట్రాలజీ ఇన్స్పెక్టర్ దివ్య అన్నారు. ఆమె శనివారం నాడు మండల పరిది లోని పలు దుకా ణాలను తనిఖీ చేసి తూకాలలో తేడాలు ఉన్న దుకాణాలకు జరి మానా విధించారు అదేవిధంగా గ్యాస్ వాహనాలను తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తూకాలకు ప్రతి సంవత్స రానికి ఒక్కసారి తప్పని సరిగా సీల్ వేయించుకోవాలన్నారు అదేవి ధంగా ప్రజలు కూడా దుకాణాల్లో సరుకులు కొనేటప్పుడు తూకా లలో తేడాలుంటే మాకు ఫిర్యాదు చేస్తే వారిపై చర్యలు తీసుకుంటామని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

మున్సిపల్ బడ్జెట్ 41కోటి 44 లక్షలుకు కౌన్సిల్ ఆమోదం

విశాలాంధ్ర - పుంగనూరు:-మున్సిపల్ పరిధిలో అన్ని విధాలైన అభివృద్ధి పనులకు సంబంధించి 2024 వా సంవత్సరం నుండి 2025 సంవత్సర వరకు వార్షిక మున్సిపల్ బడ్జెట్ను 41 కోటి 44 లక్షలు శనివారం రోజున కౌన్సిల్ సమావేశంలో చైర్మన్ హలీం భాష ప్రవేశపెట్టడం జరిగింది ఈ బడ్జెట్ను కౌన్సిల్ సభ్యులందరూ ఏకగ్రీవ ఆమోదం తెలపడం జరిగింది ఆమోదం తెలిపినందుకు చైర్మన్ అలీమ్ భాష సభ్యులందరికీ ధన్యవాదాలు తెలుపుతూ ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నో లేనివిధంగా రాష్ట్ర మంచూరీలు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి ఆశీస్సులతో మన పుంగునూరు మున్సిపాలిటీ బడ్జెట్ 41 కోటి 44 లక్షలు ప్రవేశపెట్టడం గర్వకారణమన్నారు ఈ బడ్జెట్ తో పుంగనూరు మున్సిపాలిటీ అన్ని విధాలుగా అభివృద్ధి చెంది సస్యశ్యామలం కావడం ప్రజల జీవన విధానం మారడం జరుగుతుందని తెలియజేశారు పట్టణ పరిధిలో ఉన్న మరుగుదొడ్లను రోడ్డు వైండింగ్ లో తొలగిస్తున్నట్లు సాధారణ కౌన్సిల్ సమావేశం అజెండాలో చేర్చడం జరిగిందని వేరే చోట మరల మరుగుదొడ్లు నిర్మించాలని పలువురు కౌన్సిల్ సభ్యులుకోరడం జరిగింది సమావేశంలో సభ్యులు పట్టణ అభివృద్ధికి సంబంధించి పలుసూచనలు చేయడం జరిగింది వాటిని అన్నిటిని పరిష్కరించడానికి కృషి చేస్తామని మున్సిపల్ కమిషనర్ నరసింహ ప్రసాద్ రెడ్డి సభ్యులుకు తెలియజేయడం జరిగింది అదేవిధంగా జనవరి నెలలో నాలుగు సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి పట్టణ పరిధిలో కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని కౌన్సిలర్లు వాలంటీర్లు సచివాలయ ఉద్యోగులు అందరూ ఈ కార్యక్రమాలు విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ సన్నద్ధం కావాలన్నారు జగనన్న ఆసరా జగనన్న తోడు 400 కోట్లతో నిర్మిస్తున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ శృతి వనం కు సంబంధించి అలాగే పింఛన్ల పెంపు కార్యక్రమాలు ఉంటాయని కమిషనర్ తెలియజేశారు జనవరి 1న కాకుండా నాలుగోవ తేదీ నుండి పింఛన్లు పంపిణీ చేయడం జరుగుతుందని కౌన్సిలర్లు లబ్ధిదారులకు తెలియజేయాలన్నారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ లు కౌన్సిలర్లు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

నారాయణ పాఠశాలలో ముందస్తు నూతన సంవత్సర వేడుకలు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : స్థానిక నారాయణ పాఠశాలలో ముందస్తు జనవరి, 2024 వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. నారాయణ పాఠశాలలో శనివారం విద్యార్థులు, ఉపాధ్యాయులు న్యూ ఇయర్ సెలబ్రేషన్స్‌ను ఘనంగా జరుపుకున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ జె.ఈశ్వరయ్య తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు కేక్ కట్‌చేసి న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపారు. అంతేకాకుండా వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులు బాగా సందడి చేశారు. అనంతరం ఎజిఎం ఎం.కిషోర్, ఆర్ఐ సురేష్ విద్యార్థులకు న్యూ ఇయర్ విషెష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ కీర్తన, చూడామణి, ఎఓ సురేష్, పిఇటి హుస్సేన్, చంద్రారెడ్డి, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

జిల్లా స్థాయిలో వ్యాసరచన పోటీలో కె.ఆర్.సి. విద్యార్థి

విశాలాంధ్ర - రేణిగుంట : జిల్లా స్థాయిలో కె.ఆర్.సి. విద్యా సంస్థ విద్యార్థి ఎస్. మోనిష వ్యాసరచన పోటీలో ఉత్తమ ప్రతిభ కనబరిచింది. జిల్లా స్థాయి లో సి.ఎం.పి.ఎం. వారు నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ఎస్. మోనిష ద్వితీయ బహుమతి గెలుపొందిందని శనివారం కె.ఆర్.సి. విద్యా సంస్థ ప్రిన్సిపాల్ గోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కె.ఆర్.సి. విద్యా సంస్థ కరస్పాండెంట్, హైకోర్టు న్యాయవాది, తుడా స్టాండింగ్ కౌన్సిల్ పెరూరు. మునిరెడ్డి మోనిషను అభినందించారు. విద్యార్థులు చదువు లోను, వివిధ రంగాలలో కూడా ఉత్తమ ప్రతిభ కనబరచాలని తెలిపారు. మోనిషకు కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు అభినందనలు తెలిపారు.

శిల్పారామంలో జబర్ధస్త్ నూకరాజు టీమ్ - బిగ్ బాస్ సీజన్ 6 ఫేమ్

విశాలాంధ్ర - తిరుపతి: శిల్పారామంలో ఈ డిసెంబర్ 31 ఆదివారం 7 గంటల నుండి కొత్త సంవత్సరానికి స్వాగతం చెప్తూ యోధా ఎంటర్‌టైన్‌మెంట్స్ వారు ది గ్లామరస్ గాలా బజ్ ఈవెంట్ థూ మన తిరుపతి ప్రజలని అలరించడానికి జబర్ధస్త్ నూకరాజు టీమ్ - బిగ్ బాస్ సీజన్ 6 ఫేమ్ సూర్య ఇంకా చాలా మంది ప్రముఖులు రానున్నారు. కేరళ డ్రమ్స్, లైవ్ మ్యూజిక్, ఫ్యాషన్ షో ఇలాంటి మరెన్నో ఫ్యామిలీ ఎంటర్టైన్మెంట్ ప్రోగ్రామ్స్ తో యోధా ఎంటర్‌టైన్‌మెంట్స్ ముందుకు వస్తోంది. తద్వారా ఈవెంట్ నిర్వహించబడింది యోధా ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ ప్రతినిధి బిఎన్‌ఆర్ యోగేష్ మారి బృందం పూర్ణ, రోహిత్, ఆసిఫ్, అబ్దుల్, హర్షిత మీడియా ద్వారా డిజిటల్ భాగస్వామి ఈవెంట్ పాస్ కోసం మీరు సంప్రదించాల్సిన నంబర్ 91338 33399 ఎంట్రీ పాస్ రూ.1524.

జనవరిలో శ్రీవారి ఆలయంలో విశేష పర్వదినాలు

విశాలాంధ్ర- తిరుమల కల్చరల్: తిరుమల శ్రీవారి ఆలయంలో జనవరి నెలలో జరుగనున్న విశేష పర్వదినాల వివరాలు ఇలా ఉన్నాయి.జనవరి 1న శ్రీవారి ఆలయంలో పెద్దశాత్తుమొర. వైకుంఠద్వార దర్శనం ముగింపు.జనవరి 5న శ్రీవారి ఆలయంలో అధ్యయనోత్సవాలు ముగింపు.జనవరి 6న తిరుమల శ్రీవారు తిరుమలనంబి సన్నిధికి వేంచేపు.

జనవరి 7న సర్వ ఏకాదశి.జనవరి 9న తొండరడిప్పొడియాళ్వార్ వర్షతిరునక్షత్రం.జనవరి 14న భోగిపండుగ. ధనుర్మాసం ముగింపు. జనవరి 15న మకరసంక్రాంతి. సుప్రభాత సేవ పునః ప్రారంభం. జనవరి 16న తిరుమల శ్రీవారు పార్వేట మండపానికి వేంచేపు. కనుమ పండుగ.జనవరి 25న శ్రీరామకృష్ణతీర్థ ముక్కోటి.జనవరి 28న తిరుమొళిశైయాళ్వార్ వర్షతిరునక్షత్రం. జనవరి 31న కూరత్తాళ్వార్ వర్షతిరునక్షత్రం.

అంగన్వాడి సమస్య పరిష్కరామయ్యేంతవరకు పోరాటం ఆగదు

డిప్యూటీ సీఎం ఇంటి ఎదురుగా సిఐటియు సిపిఐ నాయకులు ధర్నా

విశాలాంధ్ర-పుత్తూరు టౌన్ : పుత్తూరు పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ నుంచి డిప్యూటీ సీఎం నారాయణ స్వామి ఇంటి వరకు అంగన్వాడి వర్కర్స్ పుత్తూరు ప్రాజెక్ట్, సత్తి వేడు ప్రాజెక్టు పిచ్చాటూరు ప్రాజెక్ట్ ర్యాలీ వెళ్లి సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు డి జనార్ధన్ సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్ వెంకటేశు అంగన్వాడి సమస్యలను పరిష్కరించే వరకు పోరాటం ఆగదని వారన్నారు. జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలకు బటన్ నొక్కుతున్నారని వచ్చే ఎన్నికల్లో మా దగ్గరికి బటన్ వస్తుందని అప్పుడు మిమ్మల్ని బటన్ నొక్కి ఇంటికి పంపిస్తామన్నారు. అందుకోసం ఇప్పుడైనా అంగన్వాడి సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా అన్ని మంత్రుల ఇంటిదగ్గర ధర్నా నిర్వహిస్తున్నామని అందులో భాగంగానే పుత్తూరులో డిప్యూటీ సీఎం నారాయణస్వామి దగ్గర జరిగిందన్నారు ఇప్పటికైనా రాష్ట్ర మంత్రి జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి అంగన్వాడి పరిష్కరించాలన్నారు లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా మంత్రులను ఎమ్మెల్యేలను ఎక్కడికక్కడ తిరగకుండా అడ్డుకుంటారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధ్యక్ష కార్యదర్శులు ముని కుమారి ,విజయ్ కుమారి, ఇంద్రాణి, నిర్మల, శాంతి, ఏఐటీయూసీ పుత్తూరు నాయకులు డి మహేష్, సిఐటియు నాయకులు, రమేష్ పురుషోత్తం, నాగరాజు, మురుగేష్, రామచంద్ర రెడ్డి, ముని శంకర్ దళిత గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి వై నందయ్య అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం గా నెరవేర్చలేని హామీలు ఇప్పుడు అమలు చేస్తారా

బాబు కు ఎంపీ రెడ్డప్ప సవాల్

విశాలాంధ్ర - రామకుప్పం : పద్నాలుగు సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో నెరవేర్చని హామీలను ఈసారి మళ్ళీ గెలిపించండి అన్ని హామీలు నెరవేర్చుతానని కుప్పం ప్రజలకు మభ్య పెట్టడానికి మళ్ళీ కుప్పం ప్రజలు గుర్తుకు వచ్చారా అంటూ చంద్రబాబు కు డిమాండ్ చేశారు చిత్తూరు ఎంపీ రెడ్డప్ప ఎంఎల్సీ భరత్ మరియు జెడ్పీ ఛైర్మన్ శ్రీనివాసులు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు మూడు రోజుల పర్యటన నిమిత్తం శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడిన తీరు చూస్తుంటే అర్థమవుతుందన్నారు కుప్పం నియోజకవర్గంలో ఆయన చేసిన అభివృద్ధి ఏమిటో ప్రజలకు వివరించాలని అదేవిధంగా రైతులకు కనీసం హంద్రీనీవా నీటిని తేలక పోపోయిన బాబు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కుప్పానికి నీళ్లు తీసుకురావడానికి సన్నాహాలు చేస్తుంటే సహించలేక నోటికి వచ్చినట్లు మాట్లాడడం హాస్యాస్పదం గా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ అధ్యక్షుడు బాబురెడ్డి, కో కన్వీనర్ చంద్రారెడ్డి, ఎంపీపీ సుబ్రహ్మణ్యం, సర్పంచుల సంఘం అధ్యక్షులు మురళి, మండల కో ఆప్షన్ సభ్యులు బర్కతుల్లా, బందార్ల పల్లి సర్పంచ్ రాజగోపాల్ , బైపరెడ్ల పల్లి సర్పంచ్ ఆనందప్ప, ముద్దన పల్లి సర్పంచ్ సికిందర్, మురుగేష్, కేశవరెడ్డి, అబ్దుల్లా, యశ్వంత్ రెడ్డి, మరియు వైసీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గంగాధర్ నెల్లూరులో టిడిపి బలోపేతానికి మరింత కృషి చేస్తాం

విశాలాంధ్ర -గంగాధర నెల్లూరు: మండల పరిధిలోని నెల్లెపల్లి మాజీ సర్పంచ్ పుష్పరాజ్ , బుక్కపట్నం మాజీ సర్పంచ్ దేవ రాజురెడ్డి, తమ అనుచరులతో కుప్పంలో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు సమక్షంలో టిడిపిలో చేరారు. వైసీపీ అస్తవ్యస్త నిర్ణయాలతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దిగజారి పోయిందని టిడిపి అధికారంలోకి వస్తేనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ఆలోచించి టిడిపిలో చేరమన్నారు. ఈ సందర్భంగా దేవరాజులు నాయుడు ,ఆంజినేయులు శెట్టి ఇరగమరెడ్డి, ఉమాశంకర్ రెడ్డి,లతో పాటు పలువురు వైసీపీ కార్యకర్తలు చేరినట్లు వారు తెలిపారు.

ఎస్ఎస్ ఏ ఉద్యోగులు ర్యాలీ

విశాలాంధ్ర- చిత్తూరు: తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సమ్మె చేస్తున్న ఎస్ ఎస్ ఏ ఉద్యోగులు శనివారం జిల్లా కేంద్రమైన చిత్తూరులో నిరసన ర్యాలీ చేపట్టారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసి అక్కడి నుంచి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ చేపట్టారు. తదుపరి కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేపట్టారు. తమ న్యాయమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వీరి నిరసన కార్యక్రమానికి ఎస్టియు నేత గంట మోహన్ వివిధ సంఘాలు సంఘీభావం తెలిపాయి.

మంత్రి పెద్దిరెడ్డి ని కలిసిన పృథ్వి రెడ్డి

విశాలాంధ్ర-పులిచెర్ల-కల్లూరు: రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని శనివారం వైసిపి రాష్ట్ర నాయకులు, శింగనమల నియోజకవర్గం పరిశీలకులు వల్లివేడు పృథ్వి రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి దుశ్శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పులిచెర్ల మండల వైసీపీ నాయకులు విక్రం రెడ్డి ,ఏకాంత రెడ్డి, విశ్వనాథం,సిద్దయ్య, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలపై అమలు ప్రజలకు అవగాహన కల్పించాలి

విశాలాంధ్ర-పులిచెర్ల-కల్లూరు: రాష్ట్ర ప్రభుత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసులు అన్నారు. పులిచెర్ల మండలం కల్లూరు ,పులిచెర్ల, మంగళంపేటలో శనివారం ప్రభుత్వ పథకాల అమలపై వాలంటీర్లు సచివాలయ సిబ్బంది తో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజశేఖర్ బాబు, క్లస్టర్ టి ఏ జ్యోతి రెడ్డి పాల్గొన్నారు.

నగరి బరిలో మళ్ళీ రోజమ్మ! ..ఎస్సీ సెల్ సుదర్శన్

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : నగిరి నియోజకవర్గంలోని ఎమ్మెల్యే అభ్యర్థిగా మూడోసారి బరిలోకి ఆర్కే రోజా దిగుతుందని నగిరి నియోజకవర్గ ఎస్సీ సెల్ గౌరవ అధ్యక్షుడు సుదర్శన్ పేర్కొన్నారు. శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసిపి వారియర్‌గా జగనన్నకు నమ్మకస్తురాలుగా ఫైర్ బ్రాండ్ గా తనదైన శైలిలో పార్టీ తరపున పోరాడుతూనే.నగరి నియోజకవర్గ ప్రజల్లో అత్యంత ఆప్తురాలుగా మెలుగుతూ వారితో విడదీయరాని బంధాన్ని ఏర్పరచుకొన్నారు అటు నగిరి ఇటు పుత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిలో నగిరిలో వారంలో రెండుసార్లు గర్భిణీ స్త్రీలకు ఉచిత భోజనాలు అందిస్తున్నారు అంతేకాక ఆర్కే రోజా ట్రస్ట్ ద్వారా పేదవారికి తన సహాయం చేస్తూ నిరుపేద విద్యార్థులను డాక్టర్లు చదివిస్తూ కొన్ని గ్రామాలు దత్తకు తీసుకుంటూ అభివృద్ధి కార్యక్రమం లో చేపట్టారు అందరికీ అందుబాటులో ఉంటూ అందరి మన్ననలు పొందుతూ వస్తున్న రోజమ్మపై పనికట్టుకొని పైస్థాయిలో ఎంతమంది ఎన్ని పితూరీలు చెప్పినా ప్రతిపక్షాలు ఎంత దుష్ప్రచారం చేయడానికి ప్రయత్నించినా. జనం నుంచి ఆమెను వేరుచేయలేకపోయారు కార్యకర్తలని నాయకులుగా తయారుచేయడమే లక్ష్యంగా పనిచేస్తూ ప్రజలందరికీ ప్రజా ప్రతినిధులు అందుబాటులో ఉండాలనే ఆమె పాలసీ ఫలించింది! ప్రజలకు పార్టీ చేరువైంది అపోహలు ఆవిరైంది ఆమె జనం గుండెల్లో కొలువైంది అదే జనంలో ఆమెపట్ల ప్రేమను అభిమానాన్ని మరింత పెంచింది! ఆమే మాకు నాయకురాలుగా ఉండాలనే దృఢసంకల్పాన్ని బలంగా నాటింది ఆ సౌండ్ కి రీసౌండే.ఈరోజు రోజమ్మకు అండగా నిలిచింది ఇదే ఊపుతో మళ్ళీ నగరి ఎమ్మెల్యేగా రోజమ్మ గెలవడం ఖాయం హాట్రిక్ సాధించి చరిత్ర సృష్టించడం ఖాయం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆనందభాష్యంతో సంబరాలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కురబ సంఘం అధ్యక్షుడిగా శ్రీనివాసులు

విశాలాంధ్ర - తిరుపతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కురుబ, కురుమ, కురవ సంఘం అధ్యక్షుడిగా జబ్బల శ్రీనివాసులు మూడవ సారి ఎన్నికయ్యారని తిరుపతి జిల్లా అధ్యక్షులు మంగిరి రెడ్డప్ప తెలిపారు. శనివారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కురుబ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జబ్బల శ్రీనివాసులు మాట్లాడుతూ ఈనెల 26న మదనపల్లిలో 536వ భక్త కనకదాసు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించి భవిష్యత్తు కార్యచరణపై సంఘం నాయకులతో కలిసి చర్చించామన్నారు. ఏ రాజకీయ పార్టీ అయితే కురుబలకు జనాభా దామాషా ప్రకారం పదవులు ఇస్తుందో వారికే మద్దతు తెలుపుతామన్నారు. 2019 తరువాత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కురుబలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి ఎమ్మెల్యే, ఎంపీ, మినిస్టర్ స్థానిక సంస్థల్లో కూడా ప్రధాన్యమిచ్చారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కురుబ సామాజిక వర్గానికి సంబంధించిన వారిలో రాజకీయ చైతన్యం కల్పించడానికి కుప్పం నుండి కర్నూలు, ఒంగోలు నుండి గోదావరి జిల్లాల పరిధిలో కురుబ, కురుమ, కురువ నాయకులతో కలిసి రాజకీయ చైతన్య యాత్రను నిర్వహించనున్నామన్నారు. తిరుపతిలో కురుబకుల సంక్షేమ భవనానికి 5 ఎకరాల స్థలం, ఐదు కోట్ల నిధులను మంజూరు చేయాలని ఇప్పటికే ప్రభుత్వానికి వినతి ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడిగా మూడోసారి ఎన్నికైన జబ్బల శ్రీనివాసులను తిరుపతి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ వివరాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రెడ్డి కుమార్, రాష్ట్ర యువత వర్కింగ్ ప్రెసిడెంట్ గుండ్లూరు శ్రీనివాసులు, గుడి ఆదినారాయణ, రుయా మల్లి, రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

కృష్ణమనాయుడు కుంట చరిత్రను వ్రాయించండి: కమిషనర్

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతి చెన్నారెడ్డి కాలనీలో ఆధునికరిస్తున్న కృష్ణమనాయుడు కుంట యొక్క చరిత్రను ప్రజలకు తెలిసేలా బోర్డుపై వ్రాయించి ఏర్పాటు చేయించాలని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత ఆదేశాలు జారీ చేసారు. కృష్ణమనాయుడు కుంట పనులను శనివారం కమిషనర్ హరిత పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ చెన్నారెడ్డి కాలనీలో పూరతనమైన కృష్ణమనాయుడు కుంట దాదాపు పూర్తిగా శిధిలావస్థకు చేరుకోవడం జరిగిందని, ప్రజల విజ్ఞప్తి మేరకు కృష్ణమనాయుడు కుంట ప్రాధాన్యత మేరకు ఆధునికరించడం జరుగుతున్నదన్నారు. 1 కోటి 38 లక్షలతో పనులను చేపట్టడం జరిగిందన్నారు. ఆధునికీకరణ పనులు చివరి దశకు చేరుకున్నాయన్నారు. మునిసిపల్ ఇంజనీర్ వెంకట్రామిరెడ్డికి ఆదేశాలు జారీ చేస్తూ కుంటలోని నీరు శుభ్రతగా వుంచాలని, ప్రహారి గోడలపై ఆధ్యాత్మిక చిత్రాలను గీయించాలని, కుంట పైన లోపలి వైపు గ్రీనరీని పెంచాలని, అనువైన చోట్ల ప్రజలు సేద తీరిందేకు అనువైన బెంచీలను ఏర్పాటు చేయించాలని, టైల్స్ చక్కగా ఏర్పాటు చేయించాలన్నారు. ఆధునికరిస్తున్న కృష్ణమనాయుడు కుంట ప్రజలకు ఓక మంచి ఆహ్లాదకరమైన, ఆధ్యాత్మిక ప్రదేశంగా తీర్చిదిద్దాలని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత ఐఏఎస్ సూచించారు. కమిషనర్ వెంట మునిసిపల్ ఇంజనీర్ వెంకట్రామిరెడ్డి, డిఈ విజయకుమార్ రెడ్డి పాల్గొన్నారు.

జగనన్న పాలనలో ప్రతి ఇంటా సంక్షేమ వెలుగులు

తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

విశాలాంధ్ర - పాకాల : జగనన్న పాలనలో ప్రతి ఇంటా సంక్షేమ వెలుగులు వెలివిరుస్తున్నాయని తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి తెలిపారు. శనివారం పాకాల మండలంలోని దామలచెరువు గ్రామపంచాయతీలో చెవిరెడ్డి మోహిత్ రెడ్డి రెండో రోజు గడప గడపకు మహా పాద యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. మసీదు వీధి ,సందు వీధి, శ్రీహరిపురం, నల్లాని వారి పల్లి, జనపవీధి ,బజారు వీధి ,రెడ్డి వారి వీధి, ఊటు కాలువలలో ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను వివరించి బుక్ లె ట్లను అందజేసారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దావల చెరువు గ్రామపంచాయతీలో నాలుగు కోట్ల రూపాయల అభివృద్ధి పనులు జరిగాయని పంచాయతీలోని ప్రజలకు 52.31 కోట్ల సంక్షేమ లబ్ధి తో పాటు పరోక్షంగా 1.77 కోట్ల జగనన్న విద్యా కానుక ,జగనన్న తోడు వంటి పథకాల లబ్ధి చేకూరినట్లు తెలిపారు. రాబోయే ఎన్నికలలో ఇతర పార్టీల వారు చెప్పే మాయమాటలు నమ్మవద్దని సంక్షేమ పాలన కొనసాగించేందుకై మరలా జగనన్నకే అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సునీత, ఎంపీపీ లోకనాథం, వైస్ ఎంపీపీ నాగూర్ బి రహీం, ఎంపీడీవో ప్రభాకర్, తహసిల్దార్ భాగ్యలక్ష్మి వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, వైకాపా నాయకులు విక్రమ్ రెడ్డి, మబ్బు నేని రఘుపతి , వినాయక ,హరిప్రసాద్ ,అల్తాఫ్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్వీయు బిసిడిఇ కార్యక్రమాల నివేదిక ఎస్వీయు విసిచే ఆవిష్కరణ

విశాలాంధ్ర - తిరుపతి: శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని బిసిడిఈ కోఆర్డినేటర్ ఆచార్య కే. సుధారాణి ఆధ్వర్యంలో బీసీడీఈ కార్యక్రమాల నివేదిక పుస్తకాన్ని శనివారం విసి చాంబర్లో ఉపకులపతి ఆచార్య వంగిమల్ల శ్రీకాంత్ రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య ఓఎమ్డి హుస్సేన్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్వీయూ బీసీడీఈ కోఆర్డినేటర్ ఆచార్య కే. సుధారాణి బీసీడీఈ ఏర్పాటు దాని ఆవశ్యకత గురించి ఎన్ఈపి -2020 నిర్దేశించిన సూచనలు ప్రకారం విద్యార్థులను సమాజంలో భాగస్వాములు చేయడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని వివరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి రాష్ట్రస్థాయిలో బోర్డ్ ఆఫ్ కమ్యూనిటీ డెవలప్మెంట్ త్రు ఎడ్యుకేషన్ ఏర్పాటు చేసిందన్నారు. ఉన్నత విద్యను అభ్యసిస్తున్న విద్యార్థిని,విద్యార్థులందరిని సమాజాభివృద్ధిలో కార్యక్రమాలలో భాగస్వాములుగా చేయడం దీని ముఖ్య ఉద్దేశం అన్నారు. విసి ఆచార్య వి. శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులను సమాజ సేవలో భాగస్వాములు చేసే వివిధ కార్యక్రమాలను ఒక పుస్తక రూపంలో తీసుకురావడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో విద్యార్థులను సమాజ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనే విధంగా ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిసిడిఈ అంబాసిడర్స్ డి.రమణ, డి. రాజరాజేశ్వరి, కే. శ్రీలత కిషోరి, వి. జగదీశ్వరి, పి. సునీత పాల్గొన్నారు.

ప్రముఖ విద్యావేత్త రామకృష్ణారెడ్డికి గౌరవ డాక్టరేట్

విశాలాంధ్ర - తిరుపతి : ప్రముఖ విద్యావేత్త, ఆర్కే అబాకస్ చైర్మన్ తాతిరెడ్డి రామకృష్ణారెడ్డి గౌరవ డాక్టరేట్ను అందుకు న్నారు. ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్శిటి (ఐఏఓ) వారి ఆధ్వర్యంలో హెూసూర్ నందు ఆర్కే అబాకస్ చైర్మన్ తాతిరెడ్డి రామకృష్ణారెడ్డికి గౌరవ డాక్టరేట్ ప్రదానం అట్ట హాసంగా జరిగింది. విద్యారంగంలో ఆయన చేసిన విశిష్ట సేవ లను గుర్తించి గౌరవ డాక్టరేట్ ప్రదానం చేయడం జరిగింది. ఒక చిన్న మధ్యతరగతి వ్యవసాయ రంగంలో పుట్టి, విద్యారంగంలో రాణించి, విద్యారంగానికి వైవిద్యమైన సేవలు చేసి, వేలాది మంది విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దుతూ గౌరవ డాక్టరేట్ పొందిన డాక్టర్ తాతిరెడ్డి రామకృష్ణారెడ్డిని పలు వురు విద్యావేత్తలు, పారిశ్రామిక, రాజకీయ నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు. ఈ సంద ర్భంగా తాతిరెడ్డి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్శిటి (ఐఏఓ) వారు గౌరవ డాక్టరేట్తో సత్కరించడం ఆనందంగా ఉందని, శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులతో మరింత మందికి విద్యాదానం చేసే అవకాశం కల్పించడం తన పూర్వజన్మ సుకృతమన్నారు. తిరుపతి వేద పండితుల ఆశీర్వాదం తన పుణ్యఫలంగా భావించారు.

పాత్రికేయులకు సామాజిక బాధ్యత అవసరం

---- ఆర్డీవో రవిశంకర్ రెడ్డి ----

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: పాత్రికేయులకు సామాజిక బాధ్యత అవసరమని శ్రీకాళహస్తి ఆర్డీవో రవిశంకర్ రెడ్డి అన్నారు. శ్రీకాళహస్తి పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో శనివారం ఆయన విశాలాంధ్ర జాతీయ దినపత్రిక 2024వ సంవత్సర కాలమాన పట్టికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పత్రికలు ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉండాలన్నారు. ఈ విషయంలో విశాలాంధ్ర దినపత్రిక ముందు వరుసలో ఉండటం అభినందనీయమన్నారు. క్షేత్ర స్థాయిలో ఉన్న సమస్యలు పత్రికల ద్వారా అధికారులకు తెలియచేస్తే పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు. పత్రికలు ప్రజల పక్షాన నిలబడాలని ఆయన కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో విశాలాంధ్ర పాత్రికేయులు యల్లంపాటి కోటేశ్వరబాబు, వలిపి శ్రీరాములు, హరీష్ రెడ్డి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

మూడు వివిధ కేసుల్లో

కఠిన కారాగార శిక్ష

తిటిడి ఉద్యోగం పొందాలని హత్య

సత్ఫలితాలను ఇస్తున్న ప్రయారిటి కేసుల (కన్వెన్షన్ బేస్డ్ పోలీసింగ్) విధానం

విశాలాంధ్ర - తిరుపతి: ఈ దారుణానికీ ఒడిగట్టిన హతుడి భార్య ఇద్దరు పిల్లలకు పదేళ్ల జైలు శిక్ష మరియు వెయ్యి రూపాయల జరిమానా కులీ డబ్బులు సక్రమంగా చెల్లించకపోవడంతో నిందితుడు గణేష్ ను బాధితుడు రమేష్ నిలదీసి అడిగాడు. ఇరువురు మధ్య వాగ్వాదం జరిగింది. అనంతరం నిద్రిస్తున్న రమేష్ పై నిందితుడు గణేష్ పెట్రోల్ పోసి నిప్పు అంటించాడు. .సులూరుపెట పోలీస్ స్టేషన్ పరిధిలో పోక్సో కేసులో నిందితునికి ఐదు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష మరియు ఏడు వేల రూపాయల జరిమానా. కేసు నిరూ పణకు కృషిచేసిన పోలీసులు, ఏపీపీ లను జిల్లా ఎస్పీ పి. పరమేశ్వర రెడ్డి , అభినందించారు. డిజిపి కె.వి.రాజేం్ర దనాథ్ రెడ్డి అభీష్టం మేరకు తిరుపతి జిల్లా ఎస్పీ పి. పరమేశ్వర రెడ్డి, ఆధ్వర్యంలో ప్రయారిటి కేసుల(కన్వెన్షన్ బేస్డ్ పోలీ సింగ్) విధానం అమలు చేయుటకు అహర్నిశలు పాటుపడుతున్న తిరుపతి జిల్లా పోలీసులు.బాధితులకు కచ్చి మైన న్యాయం జరిగేలా సాక్ష్యాధారాలను సేకరించి, నేర నిరూపణ చేసిన జిల్లా పోలీసులు.తప్పు చేసిన ఎంతటి వారైనా చట్టం ముందు తప్పించుకోలేరు అని నిరూపించిన పోలీసులుజిల్లా పోలీసుల కృషి వల్ల ఇప్పటికే చాలా కేసులలో నేరస్థులకు శిక్షలు పడుతున్న వైనంరాష్ట్ర గౌరవ డిజిపి గారి ఆదేశాల మేరకు తిరుపతి జిల్లాలోని పోలీసు అధి కారులకు ముఖ్యమైన కేసులను ప్రయారిటీ కేసులుగా పరిగణించి డిఎస్పీ స్థాయి అధికారులకు ఐదు గ్రేవ్ కేసులు, సీఐ స్థాయి అధికారులకు ఆరు నాన్ గ్రేవ్ కేసులు, ఎస్సై స్థాయి అధికారులకు 10 సాధారణ కేసులను జిల్లా ఎస్పీ పి పరమేశ్వర రెడ్డి ఐపీఎస్., విభజించి అప్పగించడం జరిగింది. ఇలాంటి కేసులు నేర నిరూప ణకు తగిన ప్రాథమిక, భౌతిక, సాంకేతిక సాక్షాదారాలను సేకరించి కోర్టు నందు మెజిస్ట్రేట్కి సమర్పించి నేర నిరూపణ చేయాలనే ఉద్దేశ్యంతో కోర్టు మానిటరింగ్ సిస్టం ను జిల్లా ఎస్పీ ఇదివరకే ఏర్పాటు చేసి ఉన్నారు. 1 తిరుపతి నెహ్రూ నగర్కు చెందిన వి మనోహర్ అలియాస్ ఏ మనోహరయ్య టీటీడీ విద్యుత్ శాఖలో పని చేసేవారు ఆ ఉద్యోగం పిల్లలకు ఇవ్వాల్సిందిగా మనోహర్ పై కుటుంబ సభ్యులు ఒత్తిడి తెచ్చారు. చివరకు 2016 ఏప్రిల్ 5వ తేదీన రాత్రి అతని భార్య వేమూరి శారద సంతానం పావని శిరీషలు కలిసి హత్య చేశారు విషయం తెలుసుకున్న మనోహర్ సోదరుడు వి మార్కండేయులు తిరుపతి పశ్చిమ పోలీసులకు ఫిర్యాదు చేశారు. తిరుపతి పశ్చిమ పోలీసులు నిందితులపై హత్య కేసు నమోదు చేసి నిందితులను రిమాండ్ చేయడం జరిగింది. దర్యాప్తు చేసి, కోర్టులో చార్జ్ సీటును దాఖలు చేశారు. కోర్టులో విచారణకు వస్తూ 29-12-2023 వ తేదీన తుది విచారణ పూర్తి అయ్యి, కేసు పూర్వాపరాలను పరిశీలించి టిటిడిలో ఉద్యోగం కోసం తమ ఇంటి యజమానిని హత్య చేసిన ముగ్గురు కుటుంబ సభ్యులకు పదేళ్ల చొప్పున జైలు శిక్ష మరియు వెయ్యి రూపాయల జరిమానా విధిస్తూ తిరుపతి మూడో అదనపు జిల్లా సెషన్స్ జడ్జి సి ఎం గురునాథ్ గారు శుక్రవారం నాడు తీర్పును వెలువరించారు. 2 నిందితుడు పశ్చిమగోదావరి జిల్లా కోవూరు కు చెందిన గొడ్డీ గణేష్ మేస్త్రి పని చేసుకుంటూ జీవించే వాడు. బాధితుడు అనంతపురం జిల్లా పెనుగొండ మారుతి నగర్ కు చెందిన సి రమేష్ నిందితుడు గుడ్డి గణేష్ వద్ద కూలి పని చేస్తూ జీవనం సాగిం చేవారు. తన కూలీ డబ్బులు సక్రమంగా చెల్లించక పోవడంతో నిందితుడు గణేష్ ను బాధితుడు రమేష్ నిలదీసి అడిగాడు. ఇరువురు మధ్య వాగ్వాదం జరిగింది. అనంతరం నిద్రిస్తున్న రమేష్ పై నిందితుడు గణేష్ పెట్రోల్ పోసి నిప్పు అంటించాడు స్థానికులు గుర్తించి అతని రూయా ఆసుపత్రికి తరలి ంచగా పశ్చిమ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు పూర్తి చేసి నింది తుడిని అరెస్టు చేసి రిమాండ్ చేశారు. సమగ్ర దర్యాప్తు అనంతరం కోర్టులో చార్జి

సీటును పోలీసు వారు దాఖలు చేశారు. కోర్టులో విచారణ పూర్తి అయ్యి నిందితుడు హత్యాయత్నం చేసినట్లు రుజువు అవడంతో కేసు పూర్వపరాలను పరిశీలించిన తిరుపతి సహాయ సెషన్స్ న్యాయమూర్తి శ్రీ ఏ సునీత రాణి నిందితుడికి ఐదేళ్ల జైలు శిక్ష మరియు 500 రూపాయల జరిమానాను విధిస్తూ శుక్రవారం నాడు తీర్పును వెలువరించారు.-3 సులూరుపేట పోలీస్ స్టేషన్ పరిధిలో 2019 సంవత్సరంలో కట్చేరి వీధి సులూరుపేట పట్టణం నందు ఉంటున్న 10 సంవత్సరాల బాలికతో ఇల్లుపూరు గ్రామం, సులూరుపేట మండలం ఎం.సుందరయ్య వయసు 60 సంవత్సరాలు అనే నిందితుడు అసభ్యకరంగా ప్రవర్తించినట్లు సదరు బాలిక తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. వెంటనే సూళ్లూరుపేట పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్టు చేశారు. కేసు దర్యాప్తును పూర్తి చేసి కోర్టు నందు ఛార్జ్ షీటును దాఖలు చేశారు.కోర్టులో విచారణ పూర్తి అయ్యి నిందితుడు బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించినట్లు నేరము నిరూపణ అవడంతో నిందితుడికి 5 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష మరియు 7000 రూపాయల జరిమా నాను విధిస్తూ స్పెషల్ ఫోక్సో కోర్టు నెల్లూరు జడ్జిగారు శుక్రవారం నాడు తీర్పును వెలువరించారు.పోక్సో కేసులో అవడంతో నిందితునికి ఐదు సంవ త్సరాల కఠిన కారాగార శిక్ష మరియు ఏడు వేల రూపాయల జరిమానా విధించారుతప్పు చేసిన వారికి శిక్ష పడేలా చేసినప్పుడే బాధితులకు పూర్తి న్యాయం చేసిన వారు అవుతామని, అప్పుడే పోలీసు వ్యవస్థ పై ప్రజలకు సదాభిప్రాయం కలుగుతుందని, దీని కొరకు మనమందరం సమిష్టిగా కష్టప డి పని చేసి, తప్పు చేసిన వారికి శిక్షపడేలా చేయాలని, దీని కొరకే ప్రతి శనివారం పోలీసు ఉన్నతాధికారులు సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారు లతో పెండింగ్లో ఉన్న కేసులపై సమీక్ష నిర్వహించి, కేసులకు తగినట్లు కార్యచరణ చేసే ఒక ప్రక్రియ నిరంతరం జరుగుతూనే ఉంది. ఇందులో భాగంగా కష్టపడిన పోలీసులను ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ పి.పరమే శ్వర రెడ్డి అభినందించి, అన్ని కేసులలో కూడా ఇలానే ముందుకు వెళ్లి బాధి తులకు న్యాయం చేస్తూ నేరస్తులకు శిక్ష పడేటట్లు పనిచేయాలని సూచించారు.